## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:65 | ఆదివారం సెప్టెంబర్ 28 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





### తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

## ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి

- శాంతిభద్రతల విషయంలోనూ ముందున్నం
- ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్
- టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్27:
తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ- పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు.హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ -టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు.

2 లో



### సాంకేతిక నైపుణ్యంతోనే

# ఉద్యోగావకాశాలు

- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు
- వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు
- మల్లేపల్లి ఎటిసి సెంటర్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్27 :
కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మిగతాద్ది 2 లో



## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి

– అభిమానులకు పవన్ సూచన

హైదరాబాద్:
హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు.

2లో..



## 75 ఏళ్లునిండిన వారంతా పదవులకు దూరం

పార్టీ పదవి నుంచి తప్పుకున్న నారాయణ
సిపిలో కీలకంగా వ్యవహరించిన నారాయణ

హైదరాబాద్,సెప్టెంబర్27 :
సీపీఐ నారాయణ పార్టీలోని కీలక పదవుల నుంచి తప్పుకున్నారు.

# స్వదేశీ 4జీ విప్లవం, నాలెడ్జ్ ఎకానమీ దిశగా భారత్



- విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవం
- దేశీయ సాంకేతికతతో మారుమూల ప్రాంతాల అనుసంధానం ప్రగతికి సూచిక: చంద్రబాబు
- ప్రధాని మోదీ సరైన నేత, అందుకే విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి
- ఒక బిలియన్ సబ్‌స్క్రైబర్‌లు కలిగిన బీఎస్ఎన్ఎల్ దేశంలోనే శక్తివంతమైన సంస్థ
- భారత్లో తయారైన కోవిడ్ వ్యాక్సీన్, యూపీఐ ఇతర దేశాల్లోనూ వినియోగం
- యువత నాలెడ్జ్ ఎకానమీని అందిపుచ్చుకోవాలి,
- అమరావతిలో క్వాంటం వ్యాలీ
- డ్వాక్రా మహిళల జీవన ప్రమాణాలు పెరిగాయి,
- భవిష్యత్తులో 6జి: సీఎం

స్వదేశీ 4జీ నెట్వర్క్‌తో దేశంలో కనెక్టివిటీ విప్లవం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశీయంగా తయారు చేసుకున్న సాంకేతికతతో దేశంలోని మారుమూల ప్రాంతాలన్నీ అనుసంధానం కావటం ప్రగతికి సూచిక అని సీఎం స్పష్టం చేశారు. శనివారం విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ యాదవ్, బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి ప్రధాని మోదీ ప్రారంభించిన స్వదేశీ 4జీ నెట్వర్క్ కార్యక్రమంలో సీఎం వర్చువల్‌గా పాల్గొన్నారు.

### తెలంగాణలో

## పలువురు ఐపిఎస్‌ల బదిలీ

- నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్
- హోంశాఖ ప్రత్యేకకార్యదర్శిగా సివి ఆనంద్
- ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం

హైదరాబాద్,సెప్టెంబర్27 :
తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది.

2 లో

## మరణించిన వారి ఖాతాల క్లెయిమ్ 15 రోజుల్లోగా పరిష్కారం

– బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలు




ముంబయి,సెప్టెంబర్27 :
చనిపోయిన వారి బ్యాంకు ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించింది. 15 రోజుల గడువులోగా సెటిల్‌మెంట్ పక్రియ పూర్తవ్వాలని, ఒక వేళ ఆలస్యమైతే నిర్దిష్ట పరిహారాన్ని నామినీలకు ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

02

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

మొదటిపేజీ తరువాయి

రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదువు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు- నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు- చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు- స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, ఫౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి

మొదటిపేజీ తరువాయి

వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు.?

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక

మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ÷ాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రిటర్నింగ్ వాల్ పడిపోవడంతో ఎంజీబీఎస్‌కు వరద పోటెత్తిందని చెప్పుకొచ్చారు. ఎంజీబీఎస్‌లో డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు- చేశామని వివరించారు. వరద తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అప్రమత్తం చేశారు.

# కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు- పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్.

అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ లేదు. కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో అన్నలకు దాదాపు రూ.24 వేలు, మహిళలకు నెలకు రూ.2500.. పె÷-లళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4 వేలు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు.

చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలం జాడే లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు. ఇలా తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పడిన బాకీని తెలుపుతాం. మా మీద కేసులు పెట్టిన భయపడం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# స్వదేశీ 4జీ విప్లవం, నాలెడ్జ్ ఎకానమీ దిశగా భారత్

మొదటిపేజీ తరువాయి

దేశంలోని 97,500 ప్రాంతాల్లో 4జీ స్వదేశీ నెట్వర్క్ ను బీఎస్ఎన్ఎల్ అందించనుంది. ఏపీలోని 10 మారుమూల గ్రామాలు సహా దేశవ్యాప్తంగా 108 గ్రామాల్లో 4జీ సేవలను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. నడిపించే నాయకుడు లేక దేశం ఇన్నాళ్లూ అవస్థలు పడిందని, దేశానికి సరైన నేతగా ప్రధాని మోదీ సరైన స్థానంలో ఉన్నారని సీఎం అన్నారు. అందుకే స్వదేశీ 4జీ నెట్వర్క్ లాంటి విప్లవాత్మక మార్పులు దేశంలో చోటు చేసుకుంటున్నాయని సీఎం పేర్కొన్నారు. 1995 నుంచి దేశం టెక్నాలజీ, సమాచార సాంకేతిక అంశాల్లో ముందుకు వెళ్లాలని కలగన్నానని, అది ఇప్పుడు సాకారం అవుతోందని సీఎం తెలిపారు. గతంలో టెలికామ్ రంగంలో ఇచ్చిన నివేదిక, డీ రెగ్యులేషన్ లాంటి సంస్కరణలు ఈ మార్పునకు కారణమని స్పష్టం చేశారు.ఒక బిలియన్ సబ్‌స్క్రైబర్‌లు కలిగిన కమ్యూనికేషన్ నెట్వర్క్ తో బీఎస్ఎన్ఎల్ దేశంలోనే ఓ శక్తివంతమైన సంస్థ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1 లక్ష 4జీ సైట్లను ఏర్పాటు చేసి, 4 పెటా బైట్ల డేటాను ప్రతీ రోజూ అందించటం అభినందనీయమని సీఎం అన్నారు. మొత్తం 26,707 మారుమూల గ్రామాలను 4జీ టెక్నాలజీతో అనుసంధానించటం దేశ ప్రగతికి మరో కీలకమైన ముందడుగు అవుతుందన్నారు. 4జీ స్టాక్ తయారు చేసుకున్న అతితక్కువ దేశాల్లో భారత్ ఒకటిగా మారటం చారిత్రాత్మకమని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బీఎస్ఎన్ఎల్‌కు ప్రధాని మోదీ అదనపు నిధులు కేటాయించి శక్తివంతంగా తయారుచేశారని ప్రశంసించారు.భారత్ లో తయారైన కోవిడ్ వ్యాక్సీన్ వంద దేశాల్లోని వారినీ కాపాడిందని, ఆ సమయంలోనే తీసుకువచ్చిన యూపీఐ డిజిటల్ పేమెంట్స్ విధానాన్ని ఇప్పుడు ఫ్రాన్స్, సింగపూర్ లాంటి దేశాల్లోనూ వాడుతున్నారని తెలిపారు. భారత్ తయారు చేసిన చాలా ఉత్పత్తులు, సాంకేతికతను విదేశాలు వినియోగిస్తున్నాయని సీఎం అన్నారు. ప్రస్తుతం ప్రపంచం అంతా నాలెడ్జ్ ఎకానమీ దశలో ఉందని, దీనిని మనదేశ యువత అందిపుచ్చుకోవాలని, అప్పుడే సంపద సృష్టి జరుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీలో మొబైల్ ఫోన్ ద్వారా 735 పౌరసేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామని, 4జీ లాంటి సేవల ద్వారానే ఇది సాధ్యమైందని సీఎం వివరించారు.రాష్ట్రంలోని 14.30 లక్షల పైచిలుకు డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని, స్మార్ట్ ఫోన్ కారణంగా ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాలు పెరిగాయని స్పష్టం చేశారు. 2030 నాటికి 6జి కూడా అందుబాటులోకి వచ్చేస్తుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీలోకి వచ్చేశాయని, జనవరి 2026 నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ రకాల యాప్స్ ద్వారా 90 శాతం విదేశీ కంపెనీలకు డబ్బు చెల్లిస్తున్నామని, ఈ పరిస్థితి మారాలని, పేటెంట్స్ కూడా గరిష్టంగా నమోదు కావాలని సీఎం పిలుపునిచ్చారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని, భారతీయులు, తెలుగువాళ్లు నెంబర్-1గా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు. అలాగే బీఎస్ఎన్ఎల్ నుంచి మరిన్ని కొత్త ఆవిష్కరణలు రావాలని, వినియోగదారులకు మరింత మెరుగ్గా ఆ సంస్థ సేవలు అందించాలని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు.

# 75 ఏళ్లునిండిన వారంతా పదవులకు దూరం

మొదటిపేజీ తరువాయి

గత కొన్ని ఏళ్లుగా సీపీఐ జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నారాయణ తన పదవి నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. పంజాబ్- చండీగఢ్‌లో జరిగిన 25వ సీపీఐ మహాసభల్లో కీలక నిర్ణయాలు జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాను మినహాయించి, 75 ఏళ్లు నిండిన వాళ్లందరినీ తప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్త వాళ్లకు అవకాశాలు ఇవ్వడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే అంశాలపై గతంలో విజయవాడలో జరిగిన పార్టీ మహా సభల్లోనే ప్రధానంగా చర్చ జరిగింది. అమలులో కొంత ఆలస్యమైనా మొత్తానికి పంజాబ్ లో జరిగిన మహా సభల్లో కచ్చితంగా అమలు చేయాలని కామ్రేడ్లు అనుకున్నారు. దానికి అనుగుణంగానే 75 ఏళు నిండిన వాళ్లందరినీ కీలక పదవుల నుంచి తప్పించారు.

సాధారణంగా జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్రాల కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు అందరూ పార్టీకి సంబంధించినటు-వంటి భవిష్యత్తు కార్యాచరణపై, రాజకీయ అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారు. అయితే, బయటి రాజకీయాలు కాకుండా పార్టీలో అంతర్గతంగా తలెత్తే సమస్యలను, వాటిని పరిష్కరించే పని కంట్రోల్ కమిషన్ చూస్తుంది. కంట్రోల్ కమిషన్ కు చైర్మన్, సెక్రెటరీ ఉంటారు. మొత్తం 9 మంది సభ్యులు ఈ కమిషన్ లో ఉంటారు. తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నారాయణ ఇక క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటారు. నారాయణ ప్రజా పోరాటాలతోనే కాదు, తన మాటల తూటాలతోను ప్రజల్లో, పత్రికల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. సీపీఐ నారాయణ, చికెన్ నారాయణ, అంతేకాదు ఇతర పార్టీలు నారాయణకు ఎన్నో బిరుదులు ఇచ్చాయి. ఎన్నో విమర్శలు కూడా చేశారు. కొన్నిసార్లు అయితే నోరు పారేసుకునే నారాయణ అని కూడా అతడ్ని కామెంట్ చేశారు. అయితే, సీపీఐ నారాయణ మాత్రం ఎప్పుడు తన శైలి మార్చుకోలేదు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వాలపై తన మాటల తూటాలతో పేలుస్తూనే ఉండేవాడు. జాతీయ స్థాయిలో గత కొంతకాలంగా పని చేస్తున్న నారాయణ దేశవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్న ఎక్కడ ఉన్నా సరే, ప్రతిరోజు కీలక అంశాలపై స్పందిస్తూనే ఉంటారు. అంతెందుకు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు, గవర్నర్లు, రాష్ట్రపతులు ఇలా ఎవరిని సీపీఐ నారాయణ వదల్లేదు.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీ-పీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు- చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు- చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు- చోరీ ఉందని ఆరోపించారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు- చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటు-కి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు- చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు- చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు- చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు- చోరీని అరికట్టాలని కోరారు. ఓటు- చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని సూచించారు. బీహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# మరణించిన వారి ఖాతాల క్లెయిమ్ 15 రోజుల్లోగా పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

ఆ మేరకు 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెటిల్‌మెంట్ ఆఫ్ క్లెయిమ్స్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ డిసీజ్డ్ కస్టమర్స్ ఆఫ్ బ్యాంక్స్ డైరెక్షన్స్ 2025' కింద సవరించిన నిబంధనలను జారీ చేసింది. వీటిని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని.. 2026 మార్చి 31 కంటే ఆలస్యం కారాదని తెలిపింది. నామినేషన్ లేదా సర్వైవర్‌షిప్ క్లాజ్‌తో ప్రారంభించిన డిపాజిట్ ఖాతాలకు సంబంధించి, డిపాజిటర్లు మరణించినపుడు నామినీ/సర్వైవర్‌కు వాటిని బదిలీ చేయడం బ్యాంకుల బాధ్యత అని ఆర్‌బీఐ తెలిపింది. నామినీ/సర్వైవర్‌షిప్ క్లాజ్ లేని ఖాతాల విషయంలో క్లెయిముల సెటిల్‌మెంట్‌కు సరళీకృత పక్రియ అవలంబించాలని స్పష్టం చేసింది. నిర్దిష్ట పరిమితికే ఇది వర్తిస్తుందని వివరించింది. ఖాతాలో సహకార బ్యాంకులకు రూ.5 లక్షలు, ఇతర బ్యాంకులకు రూ.15 లక్షలుగా ఈ పరిమితి ఉంది. ఈ పరిమితికి మించి మొత్తం ఉంటే వారసత్వ ధ్రువీకరణ పత్రం లేదా చట్టబద్ధ వారసత్వ ధ్రువపత్రం వంటి అదనపు పత్రాలను కోరవచ్చని తెలిపింది. ఆలస్యమైతే ఇదీ పరిహారం: 15 క్యాలెండర్ దినాల్లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేయకపోతే.. బ్యాంకు ఖాతా విషయంలో 4శాతం వడ్డీ రేటుకు తక్కువ కాకుండా పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. సేఫ్ డిపాజిట్ లాకర్/కస్టడీలోని వస్తువుల విషయంలో.. ఆలస్యమైన ప్రతి రోజుకూ రూ.5000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

# ముత్యాలమ్మ తల్లి గుడిలో ఏం జరుగుతోంది

● కొత్త కట్టడాలు లు కట్టడానికి కారణం ఏమిటి

● నూతన విగ్రహాలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:27**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం కేశ్వాపురం గ్రామంలో ముత్యాల మ్మ గుడిలో ఏం జరుగుతుంది ముత్యాలమ్మ తల్లి వివిధ ప్రాంతాలలో ఆమెను పూజించే విధానం వాటి వెనుక ఉన్న చరిత్ర స్థానిక నమ్మకాలపై ఆధారపడి ఉంటుంది ఆమె దుర్గా లేదా కాళీమాత యొక్క ఒక రూపంగా పూజింపబడుతుంది ముత్యాలమ్మ దుర్గా కాళీమాత యొక్క ఒక రూపం అయిన హిందూ దేవత గ్రామ దేవతగా గ్రామానికి కావలాగా ముత్యాలమ్మ తల్లి

ప్రకృతి ఆరాధన మనిషి జీవనం మొదలైనప్పటినుంచి కనిపిస్తుంది పంచభూతాలతో పాటు కళ్ళు ఎదుట కనిపించే శిల చెట్టు పుట్ట ఇలా ప్రతి దానిలోనూ భగవంతుడిని దర్శించి పూజిస్తుంటారు ఆలయాల్లో పూజలందుకునే దేవుడికి రూపం కనిపిస్తుంది భగవంతుడు ఒక్కో యుగం లో ఒక్కో అవతారం ఎత్తినట్లు భావించి ఆయా అవతారాల్లో భక్తులు దైవాన్ని కొలుస్తారు అలాగే గ్రామంలోని గ్రామ దేవత ముత్యాలమ్మకు శు భకార్యములు ముందుగా అమ్మవారి కి పూజ చేయడం అమ్మ వారీ పాదాలు వద్ద పెళ్ళి గృహప్రవేశాలు ఇతర ఆహ్వాన పత్రాలు పెట్టి పూజించి తర్వాత వాటిని బంధువులకు పంపిణీ చేస్తారు ముత్యాలమ్మ ఆమె దుర్గా లేదా కాళీమాత యొక్క ఒక రూపంగా పూజింపబడుతుంది ముత్యాలమ్మ ప్రతి గ్రామం ప్రతి ఊరిలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లిని ఏర్పాటు చేయాలి



అంటే గ్రామంలో పెద్ద జాతర వలె యజ్ఞములు ఓమమ్ములు గ్రామంలో ప్రతి ఇంట్లో ప్రతి గడపలలో ఆడబిడ్డల సందడి అలాగే బంధువులు స్నేహితులు తదితరులతో ప్రతి ఇల్లు ఆనందాల హరివిల్లు గా వాతావరణాన్ని గ్రామం మొత్తం జరుపుకుంటుంది ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుపుకుంటారు కులం మతం జాతి భేదం లేకుండా ఒక్కటిగా అమ్మవారి కొలుపు కార్యక్రమాన్ని ఎన్నో రకాల ఖర్చులుతో నిర్వహించుకుంటూ అమ్మను భక్తిశ్రద్ధలతో ప్రజలు చేసుకుంటారు ఇంత పెద్ద అంగరంగ వైభవంగా సాగే కార్యక్రమం చేసుకొని అమ్మ ఆశీస్సులు పొందుతూ ప్రతి సంవత్సరం దసరా అలాగే ఆషాడ మాసం కార్తీక మాసం బోనాల జాతర వంటి కార్యక్రమాలు గ్రామ పెద్దల సహకారంతో నిర్వహిస్తూ ఉంటారు ఇలా జరిగే ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో అసలు ఏమి జరుగుతుంది అని ప్రజలు మాట్లాడుతున్నటువంటి విషయం ప్రచారం జరుగుతున్నట్టు సమాచారం గ్రామ దేవత అందరికీ దేవత అలాగని ఏ ఒక్కరి కోసము గ్రామ దేవతలను కొలుచుకోరు కదా అలాగే కొంతకాలంగా సుజాతనగర్ మండలం కేశవాపురం గ్రామం లో ఉన్నటువంటి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు ముత్యాలమ్మ కమిటీ వారికి తెలియకుండా కొత్తగా విగ్రహాలు ఏర్పాటు చేయడం కొత్త నిర్మాణాలు కట్టడాలు కట్టడం వంటి కార్యక్రమాలు ఒక భక్తుడు నిర్వహిస్తున్నాడని సమాచారం ఈ సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే ముత్యాలమ్మ అమ్మవారిని అత్యంత ప్రీతిపాత్రంగా భక్తిశ్రద్ధలతోటి ఒక భక్తుడు అమ్మవారి వద్ద ఏకంగా అమ్మకు పూజలు చేస్తూ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేకంగా గ్రిల్స్ ఏర్పాటు చేయించి తాళాలు సైతం వేసి భక్తులకు అమ్మను దూరం చేస్తున్నాడని ఈమధ్య కాలంలో వారు వీరు అనుకోవడం ఈ విషయం గ్రామ పెద్దలకు తెలిసి గ్రామ కమిటీ ముత్యాలమ్మ కమిటీ ద్వారా వారు సమాచారం మేరకు ఆలయం వద్దకు చేరి చూడగా కొత్త కట్టడాలు కొత్త నిర్మాణాలు కొత్తగా నిర్మించినటువంటి అమ్మవారి విగ్రహాలు కనిపించడంతో ఒక్కసారిగా ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో పంచాయతీ మాదిరి ఎక్కడకు చేరాల్సి వచ్చింది ఏది ఏమైతేనేమి ఇప్పటికైనా అమ్మవారి ఆలయానికి వాస్తు ప్రకారం కట్టడాలు నిర్మిస్తున్నారా అసలు కొత్తగా కట్టడాలు కట్టడానికి కారణం ఏమిటి అనేది ప్రజల కు తెలియని అయోమయ పరిస్థితి ఈ విషయమై ఈ పతంగం మొత్తం నడిపిస్తున్న పూజారి అవతారమెత్తిన భక్తుడిని అందరూ అడగగా అమ్మవారు తన కళ్ళలో కనిపిస్తున్నారని వారికి పూజలు చేయమని అడుగుతున్నారని పూజలు చేయడం వల్ల తన ఆరోగ్యం కుదుటపడుతుందని సమాధానం ఇప్పటివరకు చాలా సొమ్ములు డబ్బులు ఎక్కువ మొత్తంలో ఖర్చు పెట్టాను దొంగలు పడి దోచుకెళ్లారు అని కూడా ఇస్తున్నటువంటి విధానం అని సమాచారం ఏది ఏమైతే నేమి గ్రామ దేవత ఊరందరికీ కావలసినటువంటి ఆలయం ఏ ఒక్కరికి చెందదు కాబట్టి ఇటువంటి కార్యక్రమాలు ఎందుకు నిర్వహిస్తున్నారు ఆ భక్తుడు ఆ గ్రామస్తులు తెలుసుకోవాల్సిన పరిస్థితి ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే

# వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి

● పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**జగిత్యాల సెప్టెంబర్ 27 జన సముద్రం జిల్లా ప్రతినిధి**




త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మినహాయించాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను అంగవైకల్యం కలిగి ఉన్నటువంటి ఉపాధ్యాయులను గర్భిణీ మహిళా ఉపాధ్యాయులను చంటి పిల్లలు ఉన్నటువంటి మహిళా ఉపాధ్యాయులను ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుండి మినాయింపు ఇవ్వవలసిందిగా జిల్లా అదనపు కలెక్టర్ ను కోరారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులర్పించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు

**జగిత్యాల సెప్టెంబర్ 27 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు నాయకత్వంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.కొండ లక్ష్మణ్ బాపూజీ తొలి, మలి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి, ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మొట్టమొదటి వ్యక్తి రాజకీయంగా అనేక పదవులను నిర్వహించాడు. దేశ స్వాతంత్రం కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కూడా పోరాటం చేసి కోటి లోని బ్రిటిష్ రెసిడెన్సి పై జాతీయ జెండాను ఎగరవేసిన దీశాలి అని కొనియాడారు.96 ఏళ్ల వయసులో కూడా చలిలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం,జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు,చిట్ల గంగాధర్, బందారి మల్లికార్జున్,నరేందుల శ్రీనివాస్,గాదాసు భూమయ్య, తునికి అంజయ్య,వేముల దేవరాజం,సిరిపురం గంగా రామ్,బాశెట్టి ప్రభాకర్, బొందుకూరి శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ వీరన్న రామచంద్రం, పెండం గంగాధర్,కె ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

● ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

● టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27మెట్ పల్లి:**

మెట్ పల్లి పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు గారు అన్నారు ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 3 లక్షల 25వేల



గల చెక్కులను శనివారం వారి నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ల ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్,%బ్రాజజ% సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,కల్లెడ గంగాధర్,సమీర్ సర్కార్,నల్లపు పోతూరాజు శ్రీకాంత్ సీఎం సహాయనిధి లబ్ధిదారులు ,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో చిట్నేని రఘు బిజెపి సీనియర్ నాయకులు విలేకరుల సమావేశం

● కోరుట్ల నియోజకవర్గం ప్రజలందరికీ దసరా బతుకమ్మ దీపావళి శు భాకాంక్షలు

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27మెట్ పల్లి:**



జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డుల వెంటనే ప్రభుత్వం జారీ చేయాలని తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న జర్నలిస్టు అక్రిడేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది ఎలక్షన్ ముందు జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కాంగ్రెస్ జర్నలిస్ట్ లకు ఎన్నో హామీలు ఇచ్చింది కనీసం ఒక్క హామీ కూడనెరవేర్చలేదుజర్నలిస్టులకు వెంటనే కొత్త అక్కడేషన్ కార్డు ఇవ్వాలి జర్నలిస్టుల హెల్త్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలతో ఉన్నవి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే ఒకే ఒక్క అవకాశం అక్రిడేషన్ మాత్రమే అది కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం జర్నలిస్టుల కుటుంబాలకు అందరికీ బస్సు పాస్ లు స్టేట్ పాస్ ఇవ్వాలి వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి హెల్త్ కార్డులో ఉన్న సమస్యలు అన్నీ తీర్చాలి ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకేటి విజయ్ కుడుకల రఘు బీజేవైఎం నాయకులు గోపనవేని రమేష్ యాదవ్ చెక్కల శ్రీకాంత్ కోసగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కోహెడ ఎంపీపీ జనరల్ కేటాయింపు

● జెడ్పిటిసి బీసీ జనరల్

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 27:(కోహెడ ప్రసాదరావు)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను అధికారులు శనివారం ఖరారు చేశారు. ఎంపీపీ జడ్పిటిసి రిజర్వేషన్లను జిల్లా కలెక్టరేట్ లో, గ్రామాల సర్పంచ్ రిజర్వేషన్లను ఆర్డీవో కార్యాలయంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు. కోహెడ మండల పరిషత్ అధ్యక్ష పదవి జనరల్ కేటగిరీకి కేటాయించగా, జడ్పిటిసి పదవి బిసి జనరల్ విభాగానికి కేటాయించారు. అలాగే మండలంలోని గ్రామ పంచాయితీల సర్పంచ్



పదవులను ఈ విధంగా కేటాయించారు.కోహెడ , పోరెడ్డిపల్లి ఎస్సీ మహిళా, ఆరెపల్లె, రాంచంద్రాపూర్ ,శనిగరం ఎస్సీ జనరల్ కు కేటాయించగా బస్వాపూర్ ఎస్టీ జనరల్ కేటాయించారు. సీసీ పల్లి, ధర్మసాగర్ పల్లి ,పరివేధ, తీగలకుంటపల్లి, వరికోల్, వింజపల్లి గ్రామ పంచాయితీల సర్పంచ్ పదవులను బిసి జనరల్ విభాగానికి కేటాయించగా, గుండారెడ్డిపల్లి, కాచాపూర్, కూరెల్ల, నాగ సముద్రాల ,నారాయణపూర్ గ్రామపంచాయతీలను బీసీ మహిళలకు కేటాయించారు. అలాగే భత్తునవానిపల్లి, సముద్రాల శ్రీరాములపల్లి ,తంగళ్ళపల్లి ,వెంకటేశ్వర పల్లి జనరల్ విభాగానికి కేటాయించగా, ఎర్రగుంటపల్లి గొట్లమిట్ట మైసంపల్లి నకిరకొమ్మల విజయనగర్ కాలనీ గ్రామపంచాయతీల సర్పంచ్ పదవికి జనరల్ మహిళా విభాగానికి కేటాయించారు.

# విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అందించాలని లక్ష్యంతో రాష్ట్రంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసాం

● ఎటిసి ప్రారంభ కార్య క్రమం లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 27 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం లోని నర్సింగాపూర్ శివార్లలో ఏటీసీ ని నిర్మించాం మంత్రి



అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో యువతకు గొప్పగా ఉపాధి కల్పనలో విజయం సాధించాలని ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఐటిఐ కాలేజీ లో సాంకేతిక పరిజ్ఞానం అందించే విధంగా అధునాతన సాంకేతిక కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి సుమారు 33 కోట్లు కేటాయించారని అన్నారు. ప్రస్తుతం 5 కోట్లు ఖర్చుతో ప్రారంభించటం జరిగిందని. 175 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ప్రిన్సిపాల్ రవీందర్,ఎమ్మార్వో వరంధన్,నాయకులు అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన వాకిటి పద్మ అనంత రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.27) జనసముద్రం న్యూస్**

వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో బీబీవై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,వలిగొండ మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గ దేవి నవరాత్రులకు కావలిసిన పూజ సమగ్రిని అందించిన దాత వాకిటి పద్మా అనంత రెడ్డిని బీబీవై యూత్ సభ్యులు శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కొడిత్యాల కరుణాకర్, బుర్ర శ్రీశైలం, ధమారా అంజయ్య, మాటూరి



మొగులయ్య, క్యాదరి నరేష్, బాసాని శ్రీనివాస్, జినుకాల బాలనర్సింహా, పోలేపాక నర్సింహా,నల్ల నవీన్, మర్రి ముత్యాలు ,రెబ్బాస్ సతీష్, చిలుకమర్రి శ్రీను,ఆకుల మచ్చి,భోగరం ఎలయ్య, మరియు బిబివై యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ వద్ద పూలమాల సమర్పించేందుకు 300 రూపాయలు కూడా లేవా?

- అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- కాంగ్రెస్ పార్టీ పై మండిపడ్డ ఎమ్మార్పీఎస్ మండల్ కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ

**జనసముద్రం న్యూస్ 27 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన మంత్రి అనుచరులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ శనివారం అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సందర్భంగా అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించకపోవడం ఘోర అవమానమని మండిపడ్డారు. మంత్రికి స్వాగతం పలికేందుకు, ఫ్లెక్సీలు కట్టేందుకు టపాసులు పేల్చేందుకు ఖర్చుపెట్టిన కాంగ్రెస్ నాయకులకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించేందుకు 300 రూపాయలు కూడా దొరకలేదా ఇది ఎంత బాధాకరమో ప్రజలే చూడాలని అన్నారు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ఆధారంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యేగా, ఆ తరువాత మంత్రిగా ఎదిగారు కానీ ఆ రాజ్యాంగ నిర్మాతకు గౌరవం ఇవ్వకుండా అవమానించడం కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెట్టింది అని తెలిపారు బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాల వేయక విస్మరించడం చరిత్రలో మర్చిపోలేని మచ్చ అని వాక్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొంకూరి కార్తీక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు శనిగరపు వంశీ మాదిగ, దామెర గ్రామ శాఖ అధ్యక్షులు గంగారపు రాజు మాదిగ, చింతలపల్లి ఎమ్మార్పీఎస్ సంయుక్త కార్యదర్శి మైస ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితర ఎమ్మార్పీఎస్ అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని కోరుకుంటున్న ఎం,ఎల్,ఎ



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 చేవెళ్ల నియోజకవర్గం**

ఏకధాటిగా కురుస్తోన్న భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య గారు అన్నారు నాగర్ గూడ నుండి చేవెళ్ల వేలే రూట్ లో ఉన్న ఈ సి వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది పరిసరాల ప్రాంతాలలో ఉండే రైతులు పోలలోకి వెళ్ళొద్దని వ్యక్తం చేశారు అలాగే వర్షాలు తగకపోవడం తో ఇంకా వరద పెరిగే అవకాశం ఉంటుందని అనరు శిథిల వ్యవస్థలో ఉనల ఇళ్లలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెపరు ఇలానే వానలు పడుతే ఇళ్లు కులే అవకాశం ఉంటుందని అనరు

# కోహెడ మండలంలోని ఎంపీటీసీల. రిజర్వేషన్లు

- ఎంపీపీ పదవి జనరల్

**జనసముద్రం న్యూస్,కోహెడ సెప్టెంబర్ 27 : (కోహెడ ప్రసాదరావు)**

కోహెడ మండల పరిషత్ అధ్యక్ష పదవి జనరల్ విభాగానికి కేటాయించగా మండలంలోని 13 ఎంపీటీసీల రిజర్వేషన్లు ఈ క్రింది విధంగా ఖరారయ్యాయి. కోహెడ ఎస్సీ జనరల్, నారాయణపూర్ ఎస్సీజనరల్, పరివేద ఎస్సీమహిళ, శనిగరం బిసి జనరల్,చెంచెల్ చెర్వుపల్లి బిసి జనరల్,వరికొలు బిసి జనరల్, బస్వాపూర్ బిసిమహిళ, నాగ సముద్రాల బిసి మహిళ, వింజపల్లి బిసిమహిళ, సముద్రాల జనరల్,గుండారెడ్డిపల్లి జనరల్,తంగాళ్లపల్లి జనరల్ మహిళ, కూరేళ్ల జనరల్ మహిళ విభాగానికి కేటాయించారు.

# జగిత్యాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (సెప్టెంబర్ 27)**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐటీఐని ఆధునిక సాంకేతిక పరికరాలతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ATC hb) గా మార్చి ఏర్పాటు చేసిన కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారితో కలిసి నేడు ప్రారంభించారు. టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో 6 కోట్లు 70 లక్షల రూపాయల వ్యయంతో ఈ కేంద్రం ఏర్పాటుచేయగా, సుమారు 45 కోట్ల విలువైన ఆధునిక యంత్ర పరికరాలు విద్యార్థుల శిక్షణ కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు చేరువ కావడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతీ జిల్లాలో ఇలాంటి ఆధునిక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం వెనుక ఉద్దేశ్యం యువతకు గ్లోబల్ స్థాయి నైపుణ్యాలు అందించడం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఐటీఐ ప్రిన్సిపాల్ రవీందర్, ఎమ్మార్వో వరంధన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.27) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు వోవాల్దాస్ శివయ్య ఆధ్వర్యంలో స్థానిక రహదారి బంగ్లా లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంత్రి బాలరాజు, వోవాల్దాస్ వీరస్వామి, వంగరి బద్రేశం ,అమృతం శివకుమార్,వంగరి పరాంకుశం, వోవాల్దాస్ సతీష్, కోట సత్తయ్య, వోవాల్దాస్ కొండల్, గుజ్జు వెంకటేష్,వోవాల్దాస్ హరికృష్ణ, శ్రావణ్ కుమార్, కోట శంకర్, కోట శ్రీనివాస్, నారాయణ వెంకటేష్, మరియు బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్, బంద్రాల మైసయ్య,ఇప్ప గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు జీవో చారిత్రక మైలురాయి

- యూత్ కాంగ్రెస్ వీణవంక మండల ఉపాధ్యక్షుడు పోతరవేన సతీష్ కుమార్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 27**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేయడం దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందని యూత్ కాంగ్రెస్ వీణవంక మండల ఉపాధ్యక్షుడు పోతరవేన సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం బీసీల పక్షపాతం స్పష్టంగా చూపుతుందన్నారు. దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కుల సర్వే నిర్వహించి, అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి, తాజాగా జీవో జారీ చేయడం ద్వారా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రాజ్యాధికారాన్ని కల్పిస్తోందని తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతోగానో ఉందని, యూత్ కాంగ్రెస్ వీణవంక మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, గ్రామాలు అభివృద్ధి చెందుతేనే,ఈ దేశం అభివృద్ధి చెందుతుంది అన్నది ఎంత నిజమో. యువతే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది రాయి లాంటి వాళ్ళు అనేది అంతే నిజం. కాబట్టి, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతరానికి అవకాశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి బీసీ బిడ్డ, యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్

**జనసముద్రం రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 27**



దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా క్యాతనపల్లి మునిసిపాలిటి 17 వవార్డు శ్రీనివాస్ నగర్ లో మహా అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు కి శాలువా తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్,యువ నాయకులు రామిడి లక్ష్మీ కాంత్,స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నూతన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27.నల్గొండ జిల్లా. చింతపల్లి**



చింతపల్లి మండలంలోని మదనాపురం స్టేజ్ వద్ద శ్రీ బాలాజీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించి, బంక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన



దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూఐ.నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో బతుకమ్మ సంబరాలు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**




బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, సెక్రటరీ దరిపల్లి నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని బతుకమ్మ లకు ధూప దీపాలను సమర్పించి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజు మన తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే గొప్ప పండుగ బతుకమ్మ గురించి మాట్లాడటం నాకు ఆనందంగా ఉంది అని అన్నారు. శ్రీ చైతన్య కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ అనేది స్త్రీల పండుగ. ఈ పండుగలో మన తల్లులు, అక్కాచెల్లెళ్ళు, అమ్మాయిలు పూలతో అందంగా బతుకమ్మను అలంకరించి ఆడిపాడుతూ భక్తి, ఆనందాలతో జరుపుకుంటారు. బతుకమ్మలో ఉపయోగించే పూలన్నీ ఆయుర్వేద గుణాలు కలిగినవే. ఇది ప్రకృతికి మనం ఇచ్చే కృతజ్ఞత, తల్లితనానికి ఇచ్చే గౌరవం అని అన్నారు. శ్రీ చైతన్య సెక్రటరీ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగలో గ్రామం, ఊరు, నగరం అన్న తేడా లేకుండా అందరూ కలిసి పాడుతూ, నృత్యం చేస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం పెంచుకుంటారు. బతుకమ్మలో స్త్రీ శక్తి, సాంప్రదాయం, సంస్కృతి, తెలంగాణ గౌరవం ప్రతిబింబిస్తాయి అని అన్నారు. శ్రీ చైతన్య ప్రిన్సిపల్ అంబోజు మల్లేష్ మన తల్లులు పాడే బతుకమ్మ పాటలు మన చరిత్ర, మన సంస్కృతిని తరతరాలకి అందజేస్తున్నాయి. అందుకే ఈ పండుగను తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించారు. మనం అందరం కలిసి ఈ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకొని, మన సంప్రదాయాన్ని కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండల్ రెడ్డి, సంతోష్, మురళి, శైలేష్, పసల బాలరాజు, రఫీ,శ్రీకాంత్, దీపిక, హారికభవిత, అనూష, మమత, శ్రీలత మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంఘాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాం

- చైర్మన్ భూపాల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.27) జనసముద్రం న్యూస్**




భూధాన్ పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లామని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కందడి భూపాల్ రెడ్డి అన్నారు.సంఘం అర్ధవార్షిక మహాసభ శనివారం నాడు భూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కమిటీ సభ్యుల, రైతుల సహకారంతో కృషి చేయడం జరిగిందన్నారు.పదవి కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ సమావేశంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్ది అంజిరెడ్డి,సంఘం వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,కార్యదర్శి సద్దిపల్లి బాల్ రెడ్డి తో పాటు సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.ఈ సభకు రైతు లు( సంఘ సభ్యులు) హాజరయ్యారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 27:(కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని ఈ గ్రామంలో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ పరంపరలో భాగంగా మహిళలు వేకువజామున నుండి వివిధ రకాల పువ్వులను సేకరించి బతుకమ్మలను అత్యంత సుందరంగా పెద్దదిగా పేర్చారు. గౌరమ్మను వుంచి, తొలుత ఇంట్లో పూజాధికాలు గావించి సాయంత్రం స్థానిక దేవాలయంలో బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం స్థానిక వాగు సమీపంలో నూతనంగా ఆవిష్కరించిన శివాజీ విగ్రహం ఆవరణలో బతకమ్మలను వుంచి



వలయాకారముగా మహిళలు తిరుగుతూ, ఆటపాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ



పండుగ సందర్భముగా దూరప్రాంతాలలో ఉన్న ఆడపడుచులు గ్రామానికి చేరుకొని తమ తోటి స్నేహితులతో చిన్ననాటి జ్ఞాపకాలతో కాలక్షేపం చేశారు. ఆనందోత్సవాల మధ్య జరిగిన ఈ వేడుకల్లో గ్రామంలో పండుగ వాతావరణం వెల్లివిరిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఉపేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# అహ్మద్గుడా డబుల్ బెడ్‌రూమ్ 29వ బ్లాక్ కమిటీ సభ్యులకు సర్టిఫికెట్లను అందజేసిన ఎన్నికల అధికారి



**మేడ్చల్ జనసముద్రం న్యూస్ 27 సెప్టెంబర్**
మేడ్చల్ నియోజకవర్గం, అహ్మద్‌గూడా డబుల్ బెడ్‌రూమ్ (డిగ్నిటీ హౌసింగ్ కాలనీ) లో ఇటీవల నిర్వహించిన కో-ఆపరేటివ్ సొసైటీ ఎలక్షన్స్ లో ఏకగ్రీవంగా ఎన్నికైన ఫేజ్ 2 29వ బ్లాక్ కమిటీ సభ్యులకు శనివారం ఎన్నికల అధికారి కమిటీ సభ్యులకు తమ బాధ్యతలను వివరించి, 9 మంది కమిటీ సభ్యులను చైర్మన్ గా స్వర్ణలత, వైస్ చైర్మన్ గా విజయశ్రీ , ప్రధాన కార్యదర్శిగా వి. అంజమ్మ , సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. శివాని, కౌశాధికారిగా బి.శాంతి, కార్య నిర్వాహకసభ్యులుగా ఏ. మంజుల, మసరత్ ఫాతిమా, సుల్తానా బేగం, డి.శిరీష లకు సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గత కమిటీ సభ్యులు, బ్లాక్ వాసులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో గా ఉద్యోగం సాధించిన శ్రీలేఖ



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 మెట్ పల్లి:**
పట్టణానికి చెందిన బాజోజి సురేష్ అన్నయ్య, బాజోజి శ్రీనివాస్-వినోద ల పుత్రిక శ్రీలేక ప్రశాంత్ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపీడీవో గా ఉద్యోగం సాదించిన సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంగం సభ్యులు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు సాధించలేనిది ఏదీ లేదు అనటానికి శ్రీలేక నిదర్శనం అన్నారు.శ్రీలేక మోదట పంచాయతీ కార్యదర్శి గా ఉద్యోగం లబించిన ఉన్నత విద్య పట్ల మక్కువ తో మల్లీ చదివి గ్రూప్ 4 జూనియర్ అసిస్టెంట్(ఇరిగేషన్ డిపార్ట్మెంట్) ఉద్యోగం సాధించారు అయిన తన యొక్క సాదన ఆపకుండా శ్రీలేఖ ప్రస్తుతం గ్రూప్ 1 ఫలితాల్లో యం పి డి ఓ గా ఉద్యోగం సాదించారు నేటి యువత కు శ్రీలేక ఒక ఆదర్శం కావాలని కోరుకుంటున్నాము అని అన్నారు. శ్రీలేఖ మెట్పల్లి పట్టణంలోని నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూల్లో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నారని స్కూల్ యాజమాన్యం శ్రీలేఖను అభినందించారు.

# “ఆరోగ్యమే మహాభాగ్యం”

- పిల్లలందరూ విధిగా పరిశుభ్రతను పాటించాలి
- సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి
- సీనియర్ సివిల్ జడ్జి శాలిని.

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ సమీపంలో గల ఇందిరానగర్ లో ఉన్నటువంటి బాలుర చిల్డ్రన్ హౌమ్ లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మహబూబాబాద్



వారి సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించనైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్జ్ మాట్లాడుతూ పిల్లలకు వివిధ రకాలైనటువంటి సీజనల్ వ్యాధులు వాటికి సంబంధించిన నిపుణులైన వైద్య బృందం చే పరీక్షలు చేయించి వారికి వారి జబ్బుల కనుగుణంగా మెడిసిన్ సరఫరా చేయడం జరిగింది. చిల్డ్రన్ హౌమ్ లో ఉన్న 24 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారందరికీ కూడా మెడిసిన్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జడ్జి శ్రీమతి శాలిని మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ అవడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున హౌమ్ లోని పిల్లలకు ఆరోగ్యం పైన అవగాహన కల్పించి శుభ్రతను పాటించాలని వారికి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల ఆర్ఎంవో గారు డాక్టర్ జగదీశ్వర్ పాల్గొని వారు మాట్లాడుతూ చిల్డ్రన్ హౌమ్ లో ఉన్న పిల్లలకు ఏదైనా జబ్బు వస్తే వెంటనే మమ్మల్ని సంప్రదించవచ్చని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారు హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా పిల్లలు ఒక్కొక్కరికి ఒక్కొక్క నోట్ బుక్ పెట్టి దాంట్లో వారి వ్యాధి చరిత్రను కూడా రాయమని చెప్పేసి వారు చక్కని సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్ చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ రాంబాబు జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు చిల్డ్రన్ హౌమ్ సూపర్డెంట్ కృష్ణవేణి పాల్గొన్నారు.

# దసరా బహుమతుల వర్షం ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీడ్రా




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.27) జనసముద్రం న్యూస్ కుషాయిగూడ:-**
దసరా పండుగ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీ.జి.ఎస్.ఆర్.టి.సి) ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీ డ్రా పథకాన్ని ప్రకటించింది.కుషాయిగూడ డిపో మేనేజర్ వి.వేణుగోపాల్ ఈ వివరాలను వెల్లడించారు.సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 6 వరకు సెమీ డీలక్స్,డీలక్స్,సూపర్ లగ్జరీ,రాజధాని,లహరి బస్సుల్లో ప్రయాణించే వారు తమ టికెట్ వెనుక పేరు,ఫోన్ నంబర్,చిరునామా రాసి బస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్సులో వేసి పాల్గొనవచ్చని తెలిపారు.అక్టోబర్ 8న సాయంత్రం 4 గంటలకు ప్రాంతీయ మేనేజర్ కార్యాలయంలో అధికారుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించనున్నారు.బహుమతులు ఇలా ఉన్నాయి.ప్రథమ బహుమతి రూ.25,000,ద్వితీయ బహుమతి రూ.15,000,తృతీయ బహుమతి రూ.10,000,ఈసీఐఎల్ బస్ స్టేషన్‌లో ప్రత్యేక లక్కీ డ్రా బాక్స్ ఏర్పాటు చేసినట్లు వేణుగోపాల్ తెలిపారు. ప్రయాణికులు సురక్షితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి,ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# పారా లీగల్ వాలంటీర్లు న్యాయానికి న్యాయార్థులకు వారధిగా నిలవాలి

- జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫీ

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27**
మహాబూబాబాద్ జిల్లా చట్టాల పట్ల సామాన్య ప్రజలకి అవగాహన లేకపోవడం వల్లనే కొందరు మోసపోతున్నారని మరికొందరు నేరస్తులుగా మారుతున్నారని కాబట్టి అందరూ చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఈ కర్తవ్యాన్ని పారా లీగల్ వాలంటీర్లు సమర్ధవంతంగా నిర్వహించాలని మహాబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నుంచి పారా లీగల్ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శిక్షణను ప్రారంభిస్తూ జిల్లా జడ్జి పారా లీగల్ వాలంటీర్లకు దిశా నిర్దేశనం చేశారు. ఎక్కడో మారుమూల ప్రదేశంలో ఉన్న ప్రజలకి చట్టాల గురించి అవగాహన కల్పించటం న్యాయమూర్తులు లేదా న్యాయవాదులతో సాధ్యమయ్యే పని కాదని అందుకే ఆయా గ్రామాలనుంచి ఆసక్తి ఉన్న వ్యక్తులను ఎంపిక చేసి పారా లీగల్ వాలంటీర్లుగా శిక్షణ ఇస్తున్నట్లు న్యాయమూర్తి






తెలిపారు శిక్షణ పొందిన తరువాత వీరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు మరియు న్యాయార్థులకు మధ్య వారధిగా నిలుస్తారని ఆకాంక్షించారు. చట్టాలు అందరికీ అవసరమేనని ఒక వ్యక్తి పుట్టినది మొదలు మరణించేదాకా చట్ట పరిధిలోని నడుచుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. వివాహము ఎలా జరగాలి దానికి సంబంధించిన వయస్సు ఇతర నిబంధనలు అన్నీ చట్టం గురించి తెలియకపోయినా ప్రజలు వాటిని పాటిస్తున్నారని అన్నారు. చట్టాల గురించి తెలుసుకొని అవసరమైన వారికి వాటి గురించి వివరించినప్పుడే ఈ శిక్షణకు సార్ధకత ఉంటుందన్నారు. అప్పు ఇచ్చి పుచ్చుకున్నప్పుడు రాసుకునే ప్రామిసరీ నోటు కాల వ్యవధి మూడు సంవత్సరాలు మాత్రమే ఉంటుందని ఆ వ్యవధి దాటితే చట్టప్రకారం అప్పుని వసూలు చేసుకోవటం కుదరదని ఇటువంటి విషయాలను ప్రజలకు వివరించి వారు నష్టపోకుండా చూడాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల వంటివి జరిగినప్పుడు బాధ్యతగల పౌరులు పోలీసు రిపోర్టు ఇచ్చినప్పుడు ప్రమాదానికి కారణమైన వ్యక్తి అజాగ్రత్తగా నడిపిన విషయాన్ని రిపోర్టులో తప్పకుండా పేర్కొనాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్ షాలిని మాట్లాడుతూ నేడు యువత మొబైల్ ఫోను మరియు గంజాయి మొదలగు వాటి పట్ల ఆకర్షితులవుతున్నారని వీటికి వ్యతిరేకంగా పారా లీగల్ వాలంటీర్లు పనిచేయాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు వంటివి జరుగుతున్న విషయం తెలిసినప్పుడు ఈ వాలంటీర్లు సంబంధిత అధికారులకి ముందే తెలియజేసి బాల్య వివాహాన్ని నిరోధించడానికి ప్రయత్నించాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, ఏ. కృష్ణ తేజ్, న్యాయవాదులు వై సి మల్లారెడ్డి, డి.చిన్న మహేందర్, షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లా సమన్వయకర్త డి. వసుంధర తదితరులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

# రామ్ సేన అమ్మవారి మండపంలో కుంకుమ పూజ..



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27:**
మెట్ పల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీ రామ్ సేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ దేవి మండపంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, అమ్మవారికి గాజుల అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. మాతలు భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రామ్ సేన, సిద్ధి వినాయక కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పాలగోరిగూడెం బాధిత ఆదివాసుల కుటుంబాలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పి డి ఎస్ యు కార్యదర్శివినతి



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27**
కవ్వాల్ గ్రామ శివారులోని పాలగోరిగూడెం ఆదివాసులకి శాశ్వత పరిష్కారం చూపించాలని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం తెలిపారు 112 సర్వే నెంబర్ లోని భూమికోసం పాలగోరి గూడెం ఆదివాసులు పోరాడుతున్నారని తెలిపారు 2023,2024,2025 లో పాలగోరి గూడెం ఆదివాసులపై కేసులు నమోదు చేసి జైలు కి పంపించారని 112 సర్వే నెంబర్ లో 110 ఎకరాలు భూమి కి హక్కు పత్రాలు ఇచ్చినపుడు పాలగోరి గూడెం ఆదివాసులకు ఎందుకు ఇవ్వకూడదు అని ప్రశ్నించారు 112 సర్వే నెంబర్ లో గల 631 ఎకరాల భూమికి సర్వే చేసి హద్దులు నిర్వహించాలని సూచించారు ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి సర్వే నిర్వహిస్తామని తెలిపారు

# భువనగిరి హోటల్ వివేరాకు మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా “ఉత్తమ వే సైడ్ అమినిటీస్” అవార్డు అందుకున్న సద్ది వెంకటరెడ్డి?

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర టూరిజం ఎక్సలెన్స్ అవార్డ్స్ %-% 2025 కార్యక్రమం నేడు హైదరాబాద్ శిల్పరామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా, భువనగిరి హోటల్ వివేరాకు “ఉత్తమ వే సైడ్ అమినిటీస్” అవార్డు లభించింది. పర్యాటకులకు ఆధునిక సదుపాయాలు అందించడం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి చేసిన విశేష కృషిని గుర్తించి ఈ అవార్డు అందజేయబడింది. ఈ అవార్డును పర్యాటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ప్రదానం చేశారు. అలాగే, పర్యాటక %ం% పరిశ్రమల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, ఐఏఎస్ , రాష్ట్ర డీజీపీ శ్రీ జితేందర్, ఐపీఎస్గారు పాల్గొని పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. హోటల్ వివేరా తరఫున, చైర్మన్ శ్రీ ఎస్. వెంకట్ రెడ్డి మరియు శ్రీ ఎస్. రాఘవేందర్ రెడ్డి అవార్డును స్వీకరించారు. ఈ అవార్డు తెలంగాణ పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక అనుభవం మెరుగుదలలో హోటల్ వివేరా చేసిన కృషికి గర్వకారణమని భావించబడుతుంది




# పద్మశాలి సంఘం కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారు చిత్రపటానికి ఘనంగా నివాళులు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరిపట్టణలోని పద్మశాలి సంఘ కార్యాలయంలో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి110వ. జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనమైన నివాళులర్పిస్తూ. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బిక్షపతి మరియు పట్టణ కమిటీ కార్యవర్గం. మరియు రవీందర్ . కొండ సోమయ్య సామల కనకరాజు. అమృతం సోమయ్య. రచ్చ శ్రీ రాములు. బింగి రాములు. తదితరులు పాల్గొన్నారు.



# ఆగని అక్రమ ఇసుక రవాణా

- చోద్యం చూస్తున్న రెవిన్యూ, మైనింగ్ పోలీస్ అధికారులు
- చొప్పకట్లపాలెం చెక్పోస్ట్ గుండా తెలంగాణలోకి ట్రాక్టర్ల ద్వారా తరలింపు
- ఛెక్పోస్ట్ ఉన్నప్పటికీ ఇసుక రవాణా పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మంజిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 27:-



ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమ ఇసుక తరలింపు కట్టడిచేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినప్పటికి ఇసుక అక్రమార్కుల ఆగడాలు ఏమాత్రం ఆగడం లేదు, వివరాల్లోకి వెళితే బోనకల్ (మం) చొప్పకట్లపాలెం చెక్పోస్ట్ వద్ద అక్రమ ఇసుక రవాణా నిరాటంకంగా కొనసాగుతోంది. ట్రాక్టర్ల ద్వారా ఇసుక తెలంగాణలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలంపల్లి ఇసుక మున్నేరు నుంచి పెంట్యలవారిగూడెం మీదుగా తెలంగాణకు విచ్చలవిడిగా పట్టపగలు పెంట్యేలవారిగూడెం నాయకులు పెంటేల నరేష్ పోలంపల్లి గ్రామానికి చెందిన మాదుగుల సురేష్ ఇద్దరు కలిసి మేము అధికార పార్టీ మనుషులం మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు మాకు అందరి అండదండలు ఉన్నాయి మా ట్రాక్టర్లకు మినహాయింపు ఉంది అంటూ అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారన్నారు. చెకోపోస్ట్ ఉన్నప్పటికీ ఇసుక రవాణాను అధికారులు నియంత్రించకపోవడం పట్ల స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా స్థానికుల సమాచారంతో పట్టుకున్న ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్కు కు తరలించారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27





మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ, జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, హార్టికల్చర్ అధికారి మరియన్న, జిల్లా అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, కలెక్టరేట్పాల్గొన్నారు పరిపాలన అధికారి పవన్ కుమార్, సంఘం నాయకులు, వి.వెంకన్న, సిహెచ్ , వెంకటేశ్వర్లు, పి . రమేష్, పి.అశోక్, కలెక్టరేట్ సిబ్బంది అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న జిల్లా కోశాధికారి పెండ్యం రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షు లు చలమల్ల నారాయణ ఇనుగుర్తి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు పోప జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రవీందర్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంతు పురుషోత్తం కే సముద్రం మండలం అధ్యక్షులు శ్రీనివాస్ కాముని.కుమారస్వామి మరిపెడ మండల అధ్యక్షులు దిగజార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

- బిజెపి మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ
- కాలనీలో మంచినీటి సమస్య,డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి
- మౌలిక వసతులు కల్పించాలి
- రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షులు రవి నాయక్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.27) జనసముద్రం న్యూస్





పోచారం మున్సిపల్ అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్టి మోర్చా అధ్యక్షుడు రవి నాయక్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్,బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్,బిజెపి ఎస్టి మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కు నాయక్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా సేవ పక్షం పేరుతో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు పేద ప్రజలకు సేవ చేయాలనీ ప్రధాని పిలుపు ఇవ్వడంతో ఈరోజు దివ్యంగుల కాలనీలో,దివ్యంగులకు పండ్లు పంచిపెట్టిన రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రవి నాయక్.వారు మాట్లాడుతూ... ఇతర రాజకీయ నాయకుల మాదిరిగా సెలెబ్రేషన్స్ తో జన్మదినము జరుపుకోకుండా,నా జన్మదినము పేద ప్రజల క్షేమం కోసం పాటుపడాలని కులం,వర్గం,మతంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.స్థానిక కాలనీలో ఉన్నా మంచి నీటి సమస్య,డ్రైనేజీ సమస్య వారికీ మౌలిక వసతులు కల్పిచాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు టిడి నాయక్,మున్సిపల్ ఉపాధ్యక్షులు గిరి,ప్రధాన కార్యదర్శి కోన మల్లేష్,రేతి వెంకటేష్,కార్యదర్శి వంశీ కుమార్,శ్రీనివాస్ చారి,తరుణ్ నాయక్, నూతన్, మిశ్రా, సరిత, కవిత, విజయ, లక్ష్మి, రాధా మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ఏ రాష్టానికైన వెళ్ళి కృషి చేస్తా.........

- హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ...........

మహబూబాబాద్ జిల్లా చెందిన దైద వెంకన్న ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27



మహబూబాబాద్ జిల్లా చెందిన దైద వెంకన్న విజయవాడ వాంబే కాలనీకి చెందిన మందుల మహేష్.ఉప్పలమ్మ దంపతుల కూతురు యమశ్రీ పుట్టిన రోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారికి మొక్కను బహుకరించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత అవార్డు గ్రహీత దైద వెంకన్న ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని 17 సంవత్సరాలకు పైగా 17 లక్షల మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా చేసి జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం కోసం నేను నా వంతు కృషి చేస్తున్నాను. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ఏ రాష్ట్రంలో లోనైనా మొక్కలు నాటుతానని అన్నారు. అంతరించి పోతున్నా వాతావరణ మార్పులకు అనుగుణంగా మానవులం అందరం కలిసి రక్షించుకోవాల్సిన బాధ్యతా మన పైన ఉన్నదని తెలిపారు.అలాగే నా లాంటి వారిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నన్ను అన్ని విధాలుగా సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలిశేటి నరసింహారావు.సుశీల దంపతులు. కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కష్టాలు నాయకులకు, అధికారులకు పట్టవా ...

- గుంతల రోడ్లతో అరిగోస పడుతున్న పేద జనాలు..
- సాయంత్రం 6 దాటితే అడవిని తలపిస్తున్న ప్రయాణం..
- డంపింగ్ యాడ్ దుర్వాసన, వీధిదీపాల కొరతతో బిక్కుబిక్కుమంటున్న పేదలు..

మేడ్చల్ జనసముద్రం న్యూస్ 27 సెప్టెంబర్



నిరుపేదలంటే ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ఎప్పుడు చిన్న చూపే అనే. మేడ్చల్ నియోజకవర్గం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రామిక నగర్, ఆర్ జి కాలని, అహ్మద్ గూడ డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ ప్రజలు పడుతున్న కష్టాలు అంతా ఇంకా కాదు. ఒకపక్క గత ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్య తెలిసి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేద ప్రజలకు అందజేశారు. ఎలాగో అలా పేద ప్రజలు శ్రామిక నగర్, ఆర్ జి కాలని, అహ్మద్ గూడ డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ ప్రజలు కాయ కష్టం చేసుకుంటూ ప్రభుత్వం వాళ్లకి కేటాయించిన ఇళ్లల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. సదరు కాలనీల నుండి ఏదైనా పని చేసుకోవడానికి శ్రామిక నగర్ మీదగా దమ్మాయిగూడకు వెళ్లే దారి మొత్తం గుంతలు ఏర్పడి, దానికి తోడు వీధి దీపాలు లేక మహిళలు, ఆటో డ్రైవర్లు సామాన్య ప్రజలు అరిగోస పడుతున్నామని వాపోతున్నారు. పేద ప్రజలైన తమని అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయడం సరికాదని, తక్షణమే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, సంబంధించిన ప్రజాప్రతినిధులు, వెంటనే వీధి దీపాలను ఏర్పాటు చేసి, రోడ్లను నిర్మించాలని కోరుతున్నారు.

# మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలస్వామిని అభినందించిన వైరా ఏసిపి రెహమాన్

జన సముద్రం న్యూస్ మధిర.



మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన పాగి బాలస్వామిని ఈరోజు వైరా ఏసిపి ఆఫీసులో ఏసిపి రెహమాన్ అభినందించారు. మూడు సంవత్సరాల పాటు వైరా ఏసిపి గా విధులు నిర్వహించిన తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన మధిర ప్రెస్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాత్యాయని అలంకారంలో మానసా దేవి భక్తులకు దర్శనం



వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలలో భాగంగా శనివారం ఆరవరోజు అమ్మవారిని కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అదేవిధంగా వరికుంటపాడు లోని శ్రీ నాగర్పమ్మ ఆలయంలో అమ్మవారిని శ్రీ కామాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు కుంకుమార్చన సహస్ర దీపాలంకరణ అర్చన అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలను పలు రకాల పుష్పాలతోనూ విద్యుత్ దీపాలతోనూ సుందరంగా అలంకరించారు.

# సిద్దేశ్వర క్షేత్రంలో బాబు ప్రత్యేక పూజలు



దసరా నవరాత్రులలో భాగంగా పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణ కాశీ అని పిలవబడే సీతారామపురం మండలం ఘటిక సిద్దేశ్వర క్షేత్రాన్ని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి చెంచల బాబు యాదవ్ శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికి ఆయన చేత పూజలు చేయించారు. అనంతరం చెంచల బాబు యాదవ్ మాట్లాడుతూ కాశీకి వెళ్లలేని భక్తులకు దక్షిణ కాశీగా పిలవబడే సిద్దేశ్వర క్షేత్రం ఎంతో అనుకూలమని అన్నారు. ఇలాంటి పవిత్ర పుణ్యక్షేత్రం మన జిల్లాలో ఉండటం ఎంతో విశేషమని ప్రభుత్వం త్వరలోనే పర్యాటక అభివృద్ధి కూడా చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రియతమ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారని ఆయన అన్నారు. ఈయన వెంట మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బయన్న, మాజీ కన్వీనర్ బొజ్జ నరసింహులు, అంబటి మస్తాన్ యాదవ్, నల్లిపోగు రాజా గిట్టిపోయిన నాగయ్య తదితరులున్నారు

# నవగ్రహ ప్రతిష్ట లో అభిషేకాలు చేస్తున్న భక్తులు



కొండాపురం మండలంలోని సాయిపేట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ధ్వజస్థంభ, నవగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గణపతిపూజపుణ్యాహవాచన కలశస్థాపన అంకురార్పణ హోమం తదితర విశేష పూజలను పండితులు నిర్వహించారు. యంత్రస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి ధ్వజస్థంభ, నవగ్రహ ప్రతిష్టా నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందచేశారు. ఈసందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించి నిర్వాహకులు అన్నదానం చేసారు. ఈ ప్రతిష్ట కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగులకు దసరా కానుకగా డీఏలు ప్రకటించాలి

## తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ డిమాండ్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 27:
ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు బకాయిలు ఉన్న 4 డీ ఏ లు దసరా కానుకగా ప్రభుత్వం స్పందించివెంటనేప్రకటించాలనితెలంగాణఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు క్లియరెన్స్‌కోసంవేయికళ్లతోఎదురుచూస్తున్నారన్నారు. డీఏ లైనా ప్రకటించుతే దసరా, బతుకమ్మ పండుగలను సంబరంగా సంబరాలు జరుపు కుంటామని వేచి చూస్తున్నారని అన్నారు.
ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రయోజనాలపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలని, జాప్యం చేయకుండా వెంటనేస్పందించిచరిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ఉద్యోగుల పాత్ర అభినందనీయంగా ఉందని, ఎంతో చిత్తశుద్ధితో విధులను నిర్వహిస్తున్నారని ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమేనని గుర్తించి తగు ప్రయోజనాల్లో కోతలు పెట్టవద్దని తమ గోడుని ప్రభుత్వం వినాలని అన్నారు. వినిమయ ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతున్నా నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వానికి ఈ జాడ్యం ఎందుకని ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రశ్నిస్తున్నారని అన్నారు.



# విద్యుత్ ఘాతానికి గుర్రై,ఆవు మృతి



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27
మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో ఆవు మృతి చెందింది. ..వివరాల్లోకి వెళితే...జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామంలో,గ్రామ పంచాయతీ ముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మేతకు వెళ్లి మృతి చెందింది..గ్రామానికి చెందిన మాలావత్ చంద్రు నాయక్ ఆవుగా స్థానికులు గుర్తించారు.డీటీఆర్ ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అంటున్నారు.ఆవు విలువ 25 వేలుగా ఉంటుందని బాధితుడు చెబుతున్నాడు.రోజుకి 3 నుంచి 4 లీటర్ల పాలు ఇస్తుందని,అదికారులు న్యాయం చేయాలని బాధితుడు చంద్రయ్య కోరుతున్నారు.విద్యుత్ అధికారులు ఈ యొక్క ఘటనపై స్పందించి పై అధికారులకు ఈ విషయాన్ని గురించి తెలియజేసి,భాదితుడికి తగిన పారితోషికం అందిస్తామని విద్యుత్ అధికారులు హామీ ఇచ్చారు.

# లక్ష్యసాధనకు ప్రణాళిక అవసరం-: జిల్లా కలెక్టర్ హైమావతి

జనసముద్రం న్యూస్, కోహెడ ,సెప్టెంబర్ 27 :
(కోహెడ ప్రసాదరావు)
సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐలో అధునాతన సాంకేతిక కేంద్ర ఏ టి సి ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి శనివారం పాల్గొన్నారు.
ముందుగా హైదరాబాద్ లోని మల్లేపల్లి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మొత్తం 65 అధునాతన సాంకేతిక కేంద్రాలను మంత్రులతో కలిసి వర్చువల్ గా ప్రారంబించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని అన్నారు.లక్ష్యం కోసం ఒక ప్రణాళిక ప్రకారం




ముందుకెళ్లాలని సూచించారు. వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మారుతున్న కాలం తో సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోవాలని సూచించారు.
ప్రభుత్వం విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను బహిర్గతం చేసి వారికి ఉపాధి అవకాశాలు అందించడం కోసం అధునాతన సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఐటిఐ లలో కొత్త కొత్త కోర్సులు చేర్చి శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు ఉపాధి అందించేలా రూపొందించడం జరిగిందని ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణతో తక్షణ ఉపాదితో పాటు పై చదువులు సైతం చేసుకోవచ్చనీ విద్యార్థులకు సూచించారు.
అనంతరం చెక్కపై మిషన్ ద్వారా బొమ్మలు చేసే విధానాన్ని పరిశీలించి చెక్కతో విద్యార్థులు చేసిన పలు పరికరాల ను పరిశీలించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ రమణ, టిజిఐఐసి, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరుల పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన రాజకీయవేత్త కొండ లక్ష్మణ్ బాపూజీ

## - ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 27 : (కోహెడ ప్రసాదరావు)
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జయంతి వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య, జిల్లా కలెక్టర్ కె.హైమావతి కలిసి పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య మాట్లాడుతూ,కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సమాజానికి చేసిన సేవలు మరవరానివని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పెద్దమనిషిగా ముందుండి ఉద్యమానికి, ఉద్యమకారులకు ఎంతో తోడ్పాటు అందించారని అన్నారు. నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయులుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.
జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, తెలంగాణలోని మారుమూల ఆసిఫాబాద్ జిల్లాలో జన్మించి శ్వాశక్తితో ఉన్నత విద్యనభ్యశించి అడ్వకేట్ గా ఎదిగారు. అనంతరం ప్రజాప్రతినిదిగా తెలంగాణా తొలి మరియు మలి దశ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని ఉద్యమానికి చేయుతనందించిన గొప్ప ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ అని ఆయన సేవలు మరువ లేనివని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి :-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## ఏటీసీ నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి







జనసముద్రం న్యూస్ తాండూరు (సెప్టెంబర్ 27)
అధునాతన సాంకేతిక కేంద్రం (ఎటిసి) నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని,ఎటిసి సెంటర్ ను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇవి ఒకప్పటి ఐటీఐలు కావని నైపుణ్యానికి, నాణ్యతను అందించే వేదికలు అని అన్నారు.మన ఏటీసీలు నియోజకవర్గ యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందించే దిశగా ఏటీసీ సెంటర్ల ఏర్పాటు చేశామని తెలిపారు. తాండూరులో 172 సీట్లకు గాను పూర్తిగా భర్తీ కావడం సంతోషకరమని అన్నారు.ప్రిన్సిపల్ కు,విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేసారు.
గత పాలకుల పాలనలో అభివృద్ధి పేపర్లకే పరిమితం అయ్యిందని ఎద్దేవ చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, తాండూరు ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్అంజయ్య,వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి,తాండూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాల,సీనియర్ నాయకులు అబ్దుల్ రవూఫ్,రుద్రారంమహిపాల్‌రెడ్డి,ఉప్పరిమల్లేశం,శోభా రాణి,మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్,అడ్వకేట్ ఫరీద్,కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**- కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 27)
తాండూర్ర్ నియోజకవర్గానికి సంబంధించిన పలు రోడ్డుల అభివృద్ధి గురించి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిణిని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్ తో కలిసి విజ్ఞప్తి చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కేంద్ర మంత్రికి ఎమ్మెల్యేమనోహర్‌రెడ్డి విజ్ఞప్తి చేసిన ప్రధానమైన రోడ్లుతాండుర్ నియోజకవర్గ రోడ్,మన్నెగుడ - వికారాబాద్ - తాండూరు - జహీరాబాద్ -బీదర్ రోడ్డు (135 కి.మీ.), తాండూర్ - పెద్దేముల్ - కోట్‌పల్లి - మోమిన్‌పేట్ - సదాశివపేట్ రోడ్డు (63 కి.మీ) మారేపల్లి -మదనంతపూర్ మరియు రొంపల్లి - బంట్వారంరోడ్డుల గురించి విజ్ఞప్తి చేసారు.
.కేంద్ర మంత్రిని కలిసిన వారిలో సీనియర్ నాయకులు ఉత్తమ్‌చంద్,మాణిక్ రెడ్డి ఉన్నారు.

# బతుకమ్మ ఘాటు కోసం స్థలం లేక మహబూబాబాద్ నుండి మరిపెడ వైపు

## వెళ్లే 365 జాతీయ రహదారిపై వేడుకలు జరుపుకుంటున్న మహిళలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రములు సెప్టెంబర్ 27
మహబూబాబాద్ మున్సిపాలిటీ బేతోలు అర్బన్ 6వ వార్డుకు సంబంధించిన గ్రామంలో సుమారు వెయ్యి మంది మహిళలు తెలంగాణ రాష్ట్రంలో అతి గొప్పగా నిర్వహించే మహిళలు సాంప్రదాయ బద్దంగా బేతోలు గ్రామంలో బతుకమ్మ ఉత్సవాలను నేషనల్ హైవే 365 రోడ్డు మీదనే పండుగ ఉత్సవాలు నిర్వహించుకోవాల్సి వస్తుంది.
బతుకమ్మ స్థలం లేక ఆడపడుచులు ఎస్సీ కాలనీలో ఇండ్ల మధ్యన రోడ్డు మీదనే వేడుకలు జరుపుకుంటున్నారు. మరికొందరు మహిళలు ఆలయాల్లో కనీస సౌకర్యాలు దీప కాంతులు లైట్స్



లేకుండా వేడుకలు నిర్వహిస్తున్నారు.
మరోవైపు ఆడపడుచులకు బతుకమ్మ ఆడుకునే స్థలం లేక 365 జాతీయ రహదారిపై ఈ రోడ్డుకు ఆనుకొని ఉన్న మైసమ్మ కుంట చెరువు వద్ద వేడుకలు నిర్వహించుకుంటున్నారు. ఈ రోడ్డు మీద ఆడటం వలన రోడ్డు ప్రమాదాలు మరోవైపు పొలాలలో విషపురుగులతోమహిళలు పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆడపడుచులు ఆడుకునే బతుకమ్మ చెరువు వద్ద కనీస సౌకర్యాలు లేక బతుకమ్మలను పొలాలలో గట్లల్లో వదిలేసి రావాల్సి పరిస్థితి ప్రతి సంవత్సరం జరుగుతుంది. కలెక్టర్ కి బతుకమ్మ ఘాటు ఏర్పాటు చేయాలని పలుసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఎలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా మా బేతోలు గ్రామంలో బతుకమ్మ ఘాటు కోసం స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసిమహిళలఆనందంకోసంఉత్సవాలనినిర్వహించుకోవడం కోసం బతుకమ్మ చెరువు వద్ద సౌకర్యాలు కల్పించాలని ఆడపడుచులు కోరుతున్నారు.

# రహదారులు నిర్మాణం నాగరికతకు చిహ్నాలు

**- అభివృద్ధికి అంకితమైన అమిలినేనికి కృతజ్ఞతలు!.**
**- రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు!.**
**- జంబుగుంపల నుంచి కుందుర్పి రోడ్డు పనులు ప్రారంభం!.**





కుందుర్పి, సెప్టెంబర్,27, జనసముద్రం న్యూస్:
రహదారుల నిర్మాణం నాగరికతకు చిహ్నాలు అనే మాటను బలంగా నమ్మిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలినేని సురేంద్ర బాబు నియోజకవర్గంలో పలు రోడ్లను అభివృద్ధి చేస్తున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు.
శనివారం జంబుగుంపల నుండి కుందుర్పి మధ్య ప్రధాన రహదారి నడవడానికి కూడా వీలులేని విధంగా దుర్భరంగా తయారయ్యింది.
ఇందులో భాగంగా కుందుర్పి మండలం, జంబుగుంపల రోడ్డు పనులకు నాబార్డు సంస్థ నుండి రూ, రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారు.
ఈ మేరకు,.ఈనెల26న శుక్రవారం, రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.
ఈ సందర్భంగా శనివారం ఉదయం స్థానిక మండల పార్టీ అధ్యక్షులు,జి,.ధనుంజయ మాజీ వైస్ ఎంపీపీ.జి,రవి మండల యస్,సి, సెల్ అధ్యక్షులు ,వెట్టి హనుమంతరాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు .లింగయ్య,,టీడీపీనాయకులు,కార్యకర్తలు, రోడ్డు పనులు జరుగుతున్న ప్రదేశానికి చేరుకొని శాసనసభ్యులు కృషిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు.
అనంతరం అందరికి మిఠాయిలు పంచి పెట్టారు.

# సొంతింట్లో లబ్ధిదారుల ఆనందోత్సవం

## ఇంటి ఆడబిడ్డలకు చీర కట్నంగా అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు

జగిత్యాల సెప్టెంబర్ 27 జనసముద్రం జిల్లా ప్రతినిధి
జగిత్యాల్ రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జగిత్యాల జిల్లాలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొని లబ్ధిదారులు మారంపల్లి లక్ష్మీ నర్సు ప్రభాకర్,గుగ్గిళ్ళ మౌనిక లకు శుభాకాంక్షలు తెలిపి,ఇంటి ఆడబిడ్డలకు చీర కట్నంగా అందజేశారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అంతకుముందు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామ మహిళలు బోనాలతో, బతుకమ్మలతో,డప్పు



చప్పుళ్ళతో ఘనంగా స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత,హౌసింగ్ పీడీ ప్రసాద్,ఎమ్మార్వో వరంధన్,డిఈ భాస్కర్,సీఐ సుధాకర్,కార్యదర్శి మహేష్,మాజీ



సర్పంచ్ రజిత శేఖర్ ఉప సర్పంచ్ కత్తి నర్సయ్య గ్రామ,మండల నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27
మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్పీ గంద్రతి మోహన్ పుష్పలతో నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్.ఐలు భాస్కర్, నాగేశ్వర్రావు,సోములు, ఎస్.ఐ వెంకన్న, ఆర్.ఎస్.ఐ రాధాబాబు, సీసీ చంద్రకాంత్ మరియు పోలీసు



సిబ్బంది పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# శాకాంబరీ దేవి శరణు శరణు





**దొనకొండ సెప్టెంబర్ 27 జన సముద్రం :**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనందాశ్రయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న జగన్మాత శ్రీ ఈశ్వరీమహదేవి శాకాంబరిగ దర్శనమిచ్చారు ఉదయం 7 గంటల నుండి గణపతి పూజ అమ్మవారి అభిషేకములు చేసి శ్రీ శాకంబరిదేవిగా అలంకరణ చేశారు అమ్మవారి అష్టోత్తర శతనామావళి పూజ శ్రీ చక్ర అర్చన సామూహిక కుంకుమ పూజలు చేసి శ్రీ గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్లకు ప్రత్యేక అలంకరణ చేసి మహా నైవేద్యాలు సమర్పించి మహా మంగళహారతులు ఇచ్చారు తదనంతరం శ్రీ భైరవానంద స్వామి మాట్లాడుతూ ఏడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవిగ శ్రీ ఈశ్వరి మహాదేవి దర్శనమిస్తుందని భక్తులు దర్శించుకుని తరించాలన్నారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు మనీ బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు పెద్దన్నపాలెం గ్రామ వాస్తవ్యులు పోశం అంజిరెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు

# జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**తాళ్లూరు సెప్టెంబర్ 27 జనసముద్రం :**

మండలంలోని తూర్పు గంగవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టంగుటూరు లో 26వ తేదీని జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా సబ్ జూనియర్ అండర్ 14 క్యాటగిరిలో సాఫ్ట్ బాల్ గేమ్ కి సంబంధించిన విభాగంలో హైస్కూల్ విద్యార్థులు సిరిగిరి రవితేజ మరియు చాట్ల జగదీష్ లో ఎంపిక అవ్వడం జరిగింది వీరి ఇరువురు వచ్చే నెలలో 4 తేదీ నుండి 6 వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైయస్సార్ కే ప్రసాద్ మరియు పాఠశాల పిడి మాస్టర్ శివ నాగరాజు తెలియజేశారు సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు

# వల్లభనేని వంశీకి పరామర్శ: సంఘీభావం తెలిపిన వైసీపీ నాయకత్వం

**గన్నవరం: నియోజకవర్గం జనసముద్రం న్యూస్**



మాజీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం పరామర్శించారు. కష్టకాలంలో ఆయనకు, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని, పార్టీ పూర్తి సంఘీభావాన్ని తెలియజేశారు. ఇటీవల రాజకీయంగా, వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు వంశీని కలిసి ధైర్యం చెప్పారు.

వంశీని పలకరించిన వారిలో ముఖ్యంగా సమ్మెట సాంబయ్య, రత్నం కూనపారెడ్డి, సీతయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వంశీ చేసిన సేవలను కొనియాడారు. రాజకీయం ఒక ఎత్తుపల్లాలు ఉన్న ప్రయాణం అని, తాజా పరిణామాలను ధైర్యంగా ఎదుర్కోవాలని వారు వంశీకి భరోసా ఇచ్చారు.

అండగా నిలబడతాం:

పార్టీ నాయకులు వల్లభనేని వంశీతో కొంత సమయం గడిపి, ఆయన ఆరోగ్య పరిస్థితి, ప్రస్తుత అంశాలపై ఆరా తీశారు. వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ తమ నాయకులకు అండగా ఉంటుందని, వంశీకి అన్ని విధాలా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. వారి పరామర్శ వంశీకి, ఆయన అనుచరులకు ఎంతో ధైర్యాన్నిచ్చింది. స్థానిక పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరామర్శ పార్టీలో ఆయన పట్ల ఉన్న గౌరవాన్ని, సంఘీభావాన్ని మరోసారి చాటి చెప్పింది.

# రాజా వాసిరెడ్డి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో... పెద్దవుటపల్లిలో బీజేపీ రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా మెగా హెల్త్ క్యాంప్





**గన్నవరం నియోజకవర్గ**
**జన సముద్రం న్యూస్ పెద్ద అవుటపల్లి, సెప్టెంబర్ 27**

పెద్దఅవుటపల్లి, ఉంగుటూరు మండలం, మన ప్రియతమా ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాజా , బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి , కృష్ణ జిల్లా బీజేపీ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ సహకారంతో ఉంగుటూరు మండలం పెద్దవుటపల్లి గ్రామంలో వాసిరెడ్డి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్మండల పరిషద్ స్కూల్ నందు కాపిటల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య శిబిరం ,రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో రాజా వాసిరెడ్డి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిన్న ఆరోగ్య సమస్యలు వున్నప్పుడే డాక్టర్స్ ని సంప్రదించి సరైన చికిత్యాలు చేయుంచుకోవాలని పెద్దవుటపల్లి గ్రామా ప్రజలకు సూచించారు . ఈ కార్యక్రమం లో కృష్ణ జిల్ల అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ , బీజేపీ స్టేట్ ఆక్వా కల్చర్ కొర్పొరేషన్ చైర్మన్ గుత్తికొండ రాజా బాబు , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బూచి రాజు , సహకార సంగం చైర్మన్ కృష్ణ రెడ్డి, జిల్లా పరిషద్ స్కూల్ పూర్వ హెచ్ ఎం వేగా సూర్యనారాయణ రావు , హెచ్ ఎం సుబ్బరావు , కాపిటల్ హాస్పిటల్ డాక్టర్ గిరీష్ (గ్యాస్ట్రో ఎంట్రోలాజిస్ట్ ), డాక్టర్ హేమ తేజ (జనరల్ మెడిసిన్ ), డాక్టర్ అలేఖ్య (డెంటల్) డాక్టర్ దినేష్ ( ఆర్థో ), పెద్దవుటపల్లి గ్రామా ప్రజలు , బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు .

# వీరభద్ర స్వామికి 500 గ్రాముల గద బహుకరణ



**రాయచోటి జనసముద్రంలో సెప్టెంబర్ 27**

అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణము నందు వెలసిన శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారికి కర్ణాటక రాష్ట్రము,ధార్వాడ్‌జిల్లా,ధార్వాడ్‌గ్రామ నివాసి అయిన ప్రవీణ్ చాడిచాల్ 500 గ్రాముల వెండి గధ బహుకరించారు.

వీరికి ఆలయ అర్చకులు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ౦డి.వి.రమణారెడ్డి తెలియజేసినారు

# దేవరాపల్లి అసరాడ బీటీ రోడ్డు సీలేరులో పోస్ట్ మార్టమ్ రూమ్ ఏర్పాటు చేయండి:ఆదివాసీ పార్టీ,ఆదివాసీ జెఏసి,డిమాండ్





**జనసముద్రంన్యూస్ తేదిసెప్టెంబర్ 27**

అల్లూరిసీతరామరాజుజిల్లా దేవరాపల్లి అసరాడ బిటీ రోడ్డు మరమత్తులు,,సీలేరులో పోస్ట్ మార్టమ్ రూమ్ ఏర్పాటు చేయాలని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆంధ్ర ప్రదేశ్ జిల్లా చైర్మన్ రామారావుదొర పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరమణి శ్రీ పూజాని,అసిస్టెంట్ కలెక్టర్ కనలా చిరంజీవి నాగ వెంకట సాహిత్ ని కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు.జికె వీధి మండలం దేవరాపల్లి పంచాయతీ దేవరాపల్లి గ్రామం నుండి అసరాడ గ్రామం వరకు గత 15 సంవత్సరాల క్రితం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేసిన బిటి రోడ్డు (తారు రోడ్డు)పూర్తిగా చిదిలమై పోయిందని,ఈ రోడ్డు మీదుగా దేవరాపల్లి,లక్కవరపుపేట పంచాయతీ ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తున్నారు అత్య అవసరపరిస్థితివలన ప్రయాణం చిదిలమైన రోడ్డు కారణంగా ఆ రెండు పంచాయతీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,రోడ్డుమరమత్తులు(పేచ్‌వర్క్)చేయించ గలరని కోరారు.అసిస్టెంట్ కలెక్టర్ని కలిసి మండలంలోగలసీలేరు, దారకొండ ప్రాంతానికి 70 కిలోమీటర్లు దూరంలో ఉన్న చింతపల్లిలో పోస్టుమార్టం రూమ్ ఉండడంవల్ల సీలేరు సమీపంలో ఉన్న 6 పంచాయతీలు ప్రజలు చాలా ఇబ్బందులకు, కష్టపరిస్థితి లకు గురవుతున్నారు.సీలేరు, దారకొండ ప్రాంతంలో యాక్సిడెంట్ల వల్ల గాని ప్రమాదవశాత్తు గాని,ఎవరైనాఆత్మహత్యలుచేసుకొనిమరణించినాకాని పోస్టుమార్టం చేయించుకోవాలంటే సుమారుగా రెండు,మూడు రోజులు టైం పడుతుంది. దీనివల్ల సంబంధించినకుటుంబాలు మానశికంగా, ఆర్థికంగా తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. అలాగేబోగస్ కుల ధృవీకరణపత్రాలు పొందిన వారిపైనకూడాకఠిన చర్యలు తీసుకోవాలనివినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలోఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసిఇంటలెక్సువల్ మెంబర్ నర్సి పాపారావు,గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బాబి,మాదవరావు,అనిల్,శంకర్,రవి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ప్రజాశక్తి శ్రీను అన్న ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి

**గన్నవరం,నియోజకవర్గ,జనసముద్రంన్యూస్,సెప్టెంబర్ 27**

ప్రజాశక్తి గన్నవరం విలేకరిగా గత 31 ఏళ్ల నుండి పనిచేస్తున్న ఎన్ శ్రీనివాసరావు శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఆయన ప్రజాశక్తి పేపర్ బాయ్ నుంచి గన్నవరం విలేకరిగా 19 94లో చేరారు సిపిఎం మండల కమిటీ సభ్యుడిగా గన్నవరం డివిజన్ కమిటీ సభ్యుడిగా గన్నవరం పట్టణ కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో సిపిఎం గన్నవరం కార్యాలయంలో ఉంటూ ప్రజాశక్తి పేపర్ బాయ్గా ఉంటూ పంపిణీ బాధ్యతలు చూశారు ఆ తర్వాత ప్రజాశక్తి గన్నవరం మండల విలేకరిగా నియమితులయ్యారు ఎస్ఎఫ్ఐ లో పనిచేస్తూ పార్టీ సభ్యుడిగా ఉన్నారు ఆ తర్వాత గన్నవరం మండలం కమిటీ సభ్యుడిగా డివిజన్ కమిటీ సభ్యుడిగా పట్టణ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 31 ఏళ్ల నుండి ప్రజాశక్తి విలేకరిగా ఆ ప్రాంత ప్రజలకు సుపరిచితులుగా ఉన్నారు ఆయన మృతికి పలువురు నేతలు ప్రజాప్రతినిధులు అధికారులు సంతాపం తెలిపారు ప్రజాశక్తి ఎడిటర్ బి తులసీదాస్ చీఫ్ జనరల్ మేనేజర్ వై అచ్యుతరావు జనరల్ మేనేజర్ జి శివరామకృష్ణ, ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ ఎం బి నాదన్ కృష్ణాజిల్లా బాధ్యులు సిహెచ్ కృష్ణ ప్రసాద్ సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై నరసింహారావు మండల కార్యదర్శి ఆంజనేయులు తదితరులు సంతాపం తెలిపారు ఆయన భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.



# కృష్ణ మిల్క్ యూనియన్ లో అక్రమాలపై చర్యలు తీసుకోండి అసెంబ్లీలో యార్లగడ్డ విజ్ఞప్తి - పురావాస్తుశాఖ ఆధ్వర్యంలో ని శైవ ఆలయాల్లో నిత్య అభిషేకాలు చేయాలి

**గన్నవరం : నియోజకవర్గ జనసముద్రం న్యూస్**

కృష్ణమిల్క్ యూనియన్ లో జరుగుతున్న అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ వర్షాకాల సమావేశాల్లో భాగంగా శనివారం పలు అంశాలపై అసెంబ్లీలో యార్లగడ్డ మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీ మ్యాక్స్ చట్టం ప్రకారం పలు డివిజన్లుగా పనిచేస్తుందని కృష్ణాజిల్లాలో కృష్ణా మిల్క్ యూనియన్ గా సహకార రంగంలో ఉన్నట్లు వివరించారు. కృష్ణా మిల్క్ యూనియన్ దాణా కర్మాగారం నిర్మించేందుకు బాపులపాడు మండలం వీరవల్లి లో పొలం కొనుగోలు చేయగా అక్కడ పాల ఉత్పత్తుల ఫ్యాక్టరీ నిర్మించారని తెలిపారు. ఇక్కడ భూమి కొనుగోలులో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని యార్లగడ్డ సభ దృష్టికి తెచ్చారు. 2019లో ఎన్నికల ఫలితాలు వెలువడే ఒకరోజు ముందు యూనియన్ చైర్మన్ గా ఎన్నికైన వ్యక్తి తనకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదని తాను పాలపార్టీగా ప్రకటించుకుంటూ వైసిపి నాయకులు, కార్యకర్తలకు కంపెనీలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇవ్వటమే కాకుండా పాల బూత్ లు సైతం వైసీపీ వాళ్లకే ఇచ్చారని ఆరోపించారు. మొన్నటి వరకు పాల పార్టీ అంటూ వైసిపి వాళ్ళకి పెద్దపీట వేసిన చైర్మన్ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తాను టిడిపి అంటూ ప్రకటించుకోవటం శోచనీయమన్నారు. పాలపార్టీ అంటూ వైసీపీతో అంటకాగిన చైర్మన్ ప్రభుత్వం మారిన వెంటనే టిడిపి ఎలా అవుతాడంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2024 లో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గంలో ముగ్గురు సభ్యులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వాటిని ఏకపక్షంగా, నిబంధనలకు విరుద్ధంగా నామినేటెడ్ పద్ధతిలో నియమించారని తెలిపారు. జరుగుతున్న అక్రమాలన్నిటిపై ఆరు నెలల క్రితమే పూర్తి ఆధారాలు అందజేశానని ఇంతవరకు విచారణకు జరపకపోవటం సరికాదన్నారు. 13 నెలలపాటు డీసీసీబీ చైర్మన్గా పనిచేసిన తాను డిసిసిబిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని శాసనసభ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరిన సంగతి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ గుర్తు చేశారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపైనా, ప్రభుత్వంపైనా ఉందని కృష్ణ మిల్క్ యూనియన్ తన నియోజకవర్గం పరిధిలో ఉంది కనుక తాను మాట్లాడాల్సి వస్తుందని యార్లగడ్డ వివరించారు. తాను చేస్తున్న ఆరోపణలపై తక్షణమే విచారణ జరపాలని ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రభుత్వాన్ని కోరారు.



రాష్ట్రంలోని పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న ద్రాక్షారామం, భీమేశ్వరాలయం, గుడిమల్లం తదితర శైవ ఆలయాల్లో అనునిత్యం పంచామృత అభిషేకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఈ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు.

చర్యలు తీసుకుంటాం : మంత్రి అచ్చెన్నాయుడు

కృష్ణ మిల్క్ యూనియన్ అక్రమాలపై యార్లగడ్డ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ సదరు ఆరోపణలపై విచారణ జరుగుతుందని నివేదిక అందిన వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అచ్చం నాయుడు శాసనసభలో ప్రకటించారు.

ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసిన ఏ ఒక్కరిని వదిలే ప్రశ్నలేదని మంత్రి స్పష్టం చేశారు.

# కలెక్టర్ కృతికా శుక్లా కు అభినందనలు తెలియజేసిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం నాయకులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల,**
**నర్సరావుపేట, సెప్టెంబర్ 27**

ఇటీవల పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గా బాధ్యతలు చేపట్టిన కృతికా శుక్లాను దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం నరసరావుపేట లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని మరియు పూల బొకేను కలెక్టర్ కు అందజేశారు.

కలెక్టర్ కు అభినందనలు,శుభాకాంక్షలను తెలిపిన వారిలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, హెచ్ టివి న్యూస్ అధినేత మెట్రో శ్యామ్ ఉన్నారు. ఈ సందర్భంగా కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానంగా పల్నాడు జిల్లాలోని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని, అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలములు మంజూరు చేయాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేసే విధంగా ప్రతి నెల చివరి రోజున మండలాల్లో, గ్రామాలలో పౌరహక్కుల దినోత్సవాన్ని







జరిపించేలా చూడాలని కలెక్టర్ ను కోరారు.

ఈ విషయాలపై కలెక్టర్ వెంటనే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు కవులకు, రచయితలకు, వీరనాట్యం కళాకారులకు ఐడి కార్డులు ఇచ్చే లాగా జీవో మంజూరు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ కలెక్టర్ కు అర్జీ ఇచ్చారు. అనంతరం పల్నాడు చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని ఆమెకు అందజేశారు.

# శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి భోజనాలు పంపిణీ

**జనసముద్రంన్యూస్, కారంపూడి, సెప్టెంబర్ 27 :**





పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ శనివారం దాతలుగా 150 మంది కి చంద్ర జ్యువెలరీస్ కారంపూడి ప్రొప్రైటర్ బండారు చంద్రశేఖర రావు ధర్మపత్ని స్రవంతి కుమారుడు రిషికేశ్ చౌదరి సహకారం అందించారు. మరో 150 మందికి ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, ఓగూరి వీరయ్య ధర్మపత్ని వరమ్మ, యేచూరి మల్లికార్జున్ రావు ధర్మపత్ని పద్మావతి ఈ ముగ్గురు దాతలు మరో 150 మందికి సహకరించారు, ఈ నారాయణ సేవా కార్యక్రమాలు అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి.రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మద్దు హైమావతి, సూరే ధనలక్ష్మి, ఆతుకూరి అంజని, ఊటుకూరి వెంకాయమ్మ, సముద్రాల పద్మ, గుండా మహేశ్వరి, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమం పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై అధికారులు వేగంగా స్పందించాలి





**- కార్యకర్తల కు అధికారులు గౌరవించి సహకరించాలి,,**
**- గ్రామాలలో అధికారులు,కార్యకర్తలు కలిసి పనిచేయాలి,,**
**- ప్రమాదవశాత్తు గాయపడిన జూనియర్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులకు 50000. ఆర్థిక సహాయం చేసిన రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట నియోజకవర్గం సెప్టెంబర్ 27 జన సముద్రం న్యూస్.**
అధికారులు ప్రజా సమస్యలపై వేగంగా స్పందించాలని, అలాగే కూటమి కార్యకర్తలకు గౌరవం ఇస్తూ గ్రామాలలో అధికారులు,నాయకులు కలిసి అభివృద్ధి లో భాగస్వాములు కావాలని రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు.శనివారం రాజంపేట లో అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని,ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ ప్రజలకు గౌరవంగా సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. అలాగే ప్రజలను ఆఫీసులో చుట్టూ తిప్పుకోకుండా వారి సమస్యలను సానుకూలంగా విని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మార్వో పీరు మున్నీసా, కుమారస్వామి, ఆర్ఐ శేషం రాజు, గ్రామాల రెవిన్యూ అధికారులు పాల్గొనడం జరిగినది.

# గురజాల ఏపీ మోడల్ స్కూల్ నందు ప్రారంభించబడిన ఐటి ఐటిఈఎస్ వృత్తిపరమైన శిక్షణ కోర్సు




**జనసముద్రం న్యూస్, గురజాల, సెప్టెంబర్ 27 :**
పల్నాడు జిల్లా గురజాల మండల కేంద్రంలోనీ ఏపీ మోడల్ స్కూల్ నందు ఐటీ ఐటీఇఎస్ వృత్తి పరమైన శిక్షణ కోర్సు ప్రిన్సిపాల్ వి ఉష శ్రీ ఆదేశాలతో వొకేషనల్ ట్రైనర్ కె.రామయ్య, ఐటీ సార్ ప్రారంభించారు. దసరా పండుగ ను పురస్కారంచకొని 10 రోజులు పాఠశాల కు సెలవులు ఉన్నందున విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు పది రోజుల పాటు జరుగుతున్నందున శిక్షణ తీసుకున్న విద్యార్థులకు తద్వారా స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాలు కూడా దొరుకుతాయని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ కింద సర్టిఫికెట్స్ అందుతాయన్నారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించుకోవడానికి అనుమతి ఇచ్చి సహకరించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.ఉషశ్రీ కి కృతజ్ఞతలు తెలియజేశారు .

# ట్రిబుల్ ఐటీ సీటుకు ఎంపికైన మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి

**జనసముద్రంన్యూస్,మాచర్ల, సెప్టెంబర్ 27 :**



స్పోర్ట్స్ కోటాలో త్రిబుల్ ఐటీ సీటుకు, మాచర్ల సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి ఆలేటి కార్తీక్ నూజివీడు ట్రిబుల్ ఐటీ కాలేజీ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత, ట్రిబుల్ ఐటీ సీటుకు ఎంపికైన ఆలేటి కార్తీక్ ను పూల బొకేతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సిస్టర్ సుజాత మాట్లాడుతూ, చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని, అలాగే క్రీడల్లో కూడా బాగా రాణించాలని తల్లిదండ్రులకు, స్కూళ్లకు, మాచర్ల పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ శ్వేత, పిఈటి కుమార్, సెంటెన్స్ స్కూల్ సీనియర్ రికార్డ్ అసిస్టెంట్ ఎం. నాగేశ్వరరావు, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# శ్రీ త్రిపుర సుందరి అలంకారంలో వాసవి మాత

**ఒంటిమిట్ట జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27**
ఒంటిమిట్ట అమ్మవారి శాలలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి నవరాత్రులలో ఆరవ రోజు శనివారం వాసవి మాత" శ్రీ త్రిపుర సుందరీ దేవి" అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి మనోహర్ బాబు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి అమ్మవారి శాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు
రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం, దశ హారతులతోమంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది

# మేరా యువ భారత్ సెలక్షన్ కమిటీ సభ్యులు గా మినుముల గోపాల పాత్రుడు

**జనసముద్రంన్యూస్,తేది సెప్టెంబర్ 27**
అల్లూరి జిల్లా, పాడేరు మేరా యువ భారత్ అల్లూరి సీతారామరాజు సెలక్షన్ కమిటీ సభ్యులు గా మినుముల గోపాల పాత్రుడు నియమితులయ్యారు, కేంద్ర యువ జన సర్వీసులు మరియు కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ సీఈఓ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు, అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం, మఠం గన్నేరు పుట్టు గ్రామానికి చెందిన గోపాల పాత్రుడు గతంలో ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ) రాష్ట్ర నాయకులు గా జాతీయ కార్యవర్గ సభ్యులు గా 10 సంవత్సరాల పాటు ఫుల్ టైమర్ గా పని చేశారు, అనంతరం బీజేపీ లో చేరి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా క్రియాశీలంగా పని చేస్తున్నారు, పార్టీలో గోపాల పాత్రుని సేవలు గుర్తించిన అధిష్టానం మేరా యువ భారత్ సెలక్షన్ కమిటీ సభ్యులు గా నియమించింది, జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వుండే ఈ కమిటీ లో అవకాశం రావడం అలాగే ఆత్మనిర్భం భారత్ తొలి అడుగుల వేస్తున్న దేశం దేశభక్తి క్రీడా ఉత్సాహాలను నింపుతూ కేంద్ర ప్రభుత్వం పథకాలు గ్రామాల్లో చేరే విధంగా యువజన సంఘాలతో యువకులతో కలిసి పని చేసే ఆలోచన కల్పించినందుకు ఆనందం గా ఉందని గోపాల పాత్రుడు పేర్కొన్నారు, అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని తెలిపారు, ఈ సందర్భంగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి,జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి, మాజీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, గిరిజన



మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ తదితరులకు ఆయన ధన్యవాదములు తెలిపారు, ఈ సందర్భంగా గోపాల పాత్రుని కి పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు

# చుండువారిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవమునకు హాజరైన చమర్తి.

**రాజంపేట నియోజకవర్గం**
**సెప్టెంబర్ 27 జన సముద్రం న్యూస్.**
నేడు శనివారం మిట్టమీద పల్లి గ్రామపంచాయతీ లో చుండువారిపల్లి నందు జరిగిన శ్రీ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తికి ఘనస్వాగతం పలికిన చుండువారిపల్లి గ్రామస్తులు. మరియు యువత. స్వాగత అనంతరం దేవాలయమునకు చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని గ్రామంలో ప్రజలకు స్వామివారి అనుగ్రహం ప్రసాదించి వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని ఆ భగవంతున్ని ప్రార్థించడం



జరిగింది. అనంతరం ఆలయ కమిటీ మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని దుశ్శాలువ కప్పి పూలమాలతో సన్మానించిన



గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, రాజంపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాకవి గుర్రంజాషువా 130వజయంతి

## సభను జయప్రదం చేయాలని దర్శి తాసిల్దార్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా ప్రచార కరపత్రాల ఆవిష్కరణ



**దర్శి సెప్టెంబర్ 27 జనసముద్రం :**
నియోజకవర్గంలోనిస్థానిక తాసిల్దార్ కార్యాలయంలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు దర్శి ఎంపీడీవో ఆఫీస్



ఆవరణంలో మహాకవి గుర్రం జాషువా 130వ జయంతిసభజరుగుతుందని ఈ సభ ప్రచార కరపత్రాలను దర్శి తాసిల్దార్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారులు పోరాటసంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి సభలో పద్యాల ఆలపించే కళాకారులు తమ పేరు నమోదుచేసుకొని ఏంట్రి ఫీజు చెల్లించవలసిందిగా పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాం
ఈ కార్యక్రమంలో ఆర్ఐ పరిటాల శ్రీనివాసరావు రాష్ట్ర దళితసేనదరిశినియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్ రాచపూడి మోషే, గుడిమెట్ల నెమ్మేష్ తదితరులు పాల్గొన్నారు వివరములకు సంప్రదించండి 9177079916, 9866239015

# నందమూరి బాలకృష్ణ ఇంటిలో జరిగిన కాల్పులపై టి డి పి పార్టీకి చిత్త సుద్ది ఉంటే న్యాయ విచారణకు సిద్ధామ? గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్.

**గన్నవరం నియోజకవర్గం జనసముద్రం న్యూస్**
హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటిలో గతంలో జరిగిన కాల్పులపై తెగుదేశం పార్టీ న్యాయ విచారణకు సిద్ధమా అని గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి కూటమి పార్టీలను డిమాండ్ చేసారు.
బాల కృష్ణ కిగతంలో ఇచిన మెడికల్ సర్టిఫికెట్ పై న్యాయ విచారణ జరిపాలని, సైకో ఎవరు అనేది తేలుతుందన్నారు. ఒకరిని మనం అనేటప్పుడు మన మెంటల్ఎబిలిటీ ఏమిటి అనేది తెలుసుకోవాలన్నారు. బెల్లంకొండ సురేష్ ని కాల్చినప్పుడు బాలకృష్ణ ని రక్షించినది సి యం చంద్రబాబు కాదు అనే విషయం తెలుగు రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నాన్న వై యస్ రాజశేఖర రెడ్డి జాలి తలిస్తేనే ఇప్పుడు మీరు చిప్పకూడు తినకుండా శాసనసభ సభ్యులుగా ఉన్నారన్న విషయం మరిచిపోయి ఏది పడితే అది మాట్లాడితే ఇప్పుడు ఉన్నా పద్ధతి భవిష్యత్ లో అలాంటి మాటలు మాట్లాడిన వారిని అసెంబ్లీలోనే గుర్తు పెట్టుకోండి తప్పకుండా మీ అహంకారపు మాటలకి తగిన సమాధానం చెప్పే రోజు ప్రజలే మా వైసీపీ నాయకులకి కల్పిస్తారు అన్నారు.
పిచ్చి సర్టిఫికెట్ ఉన్న వాళ్లు పిచ్చిగానే మాట్లాడుతారు అని ప్రజలే అనుకుంటున్నారు అన్నారు. గౌరవమర్యాదలు మన దగ్గర లేనప్పుడు మాటల్లో ఎక్కడనుంచి వస్తాయి అని ప్రజలు అనుకొంటున్నారు ప్రజలు ఎన్నుకొని ప్రజలకు అవసరమైన చట్టాలు చేయమని పంపించిన ప్రజా శాసనసభలో తన కుటుంబ గౌరవం, ఈయన నాన్న స్థాయిమరిచిపోయితనఉనికికోసంపోరాడుతున్నట్టుగా ఉందన్నారు. ఇంత ఎబ్బెట్టుగా మాట్లాడుతున్న నందమూరి బాలకృష్ణ మైక్ ఇచ్చి ఎంకరేజ్ చేస్తున్న సభాపతి ని ఇతర శాసనసభ నాయకులను చూస్తు జనాలుస్వచ్ఛందంగాఛీఛీ అని చిత్కరించుకుంటుంటే



164 సీట్లు ఇచ్చి గెలిపించింది ఇందుకేనా అని ప్రజలు తిట్టుకుంటున్నారు అని ఆమె తెలిపారు.

# వివాహ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27**
రాయచోటిమండలంశిబ్యాలగ్రామంమల్లయకుంటపల్లి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు శెట్టిపల్లె జనార్ధన్ రెడ్డి కుమార్తెకు నేడు వివాహం జరిగింది. మల్లయ్యకుంటపల్లె లో నూతన వధూవరులను వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.
రాయచోటిమండలం శిబ్యాల గ్రామం, మల్లయకుంటపల్లి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు తాటిగుంట్ల సుబ్బారెడ్డి & రామాంజులమ్మ కుమారుని వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి.వైస్ ఎంపీపీ బోడ్రెడ్డి నాగసుబ్బమ్మ, బోడ్రెడ్డి నారాయణరెడ్డి, నాయకులు రఘునాథ రెడ్డి,



రమేష్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, పురం హరినాధ్, శంకర, బద్రరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాయిరాం, రెడ్డి



రామ్, బండి సుధాకర, కన్వీనర్లు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకే శిక్షణా తరగతులు

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి

రాజంపేటనియోజకవర్గం,
సెప్టెంబర్ 27 జనసముద్రం న్యూస్.

జర్నలిస్టులకువృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు రాజంపేట డివిజన్ కేంద్రంలో త్వరలో రెండు రోజులపాటు శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి అన్నారు. శనివారం రాజంపేట పట్టణ కేంద్రంలోని రోడ్డు భవనాల అతిథిగృహంలో ఏపీయూడబ్ల్యూజే కమిటీ సభ్యులతో సమీక్షించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంకు అనుకూలంగా శిక్షణా తరగతులు ద్వారామెలుకువలు నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడు కొత్త చట్టాలు అందుబాటులోకి రావడంతో వాటిపై కూడా అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ విచ్చేస్తున్నారన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నటువంటి జర్నలిస్టులకు ఏపీ ప్రెస్ అకాడమీ ద్వారా సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు.
ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, తాలూకా అధ్యక్షులు ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి, సీనియర్ పాత్రికేయులు సుబ్బ నరసింహులు, రాయలు,జిల్లాఆర్గనైజింగ్సెక్రటరీఉదయగిరికళ్యాణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మండ్ల శ్రీహరి, రాజంపేట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, నాగేంద్ర ప్రసాద్, దుర్గయ్య, మధుసూదన్ నాయుడు, చౌడవరం నరసింహ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లెలో ఘనంగా నీచ్చల్ నాగిరెడ్డి జన్మదిన వేడుకలువేడుకలు

## యనమల మదన్ మోహన్,, షఫీ నాయక్, ఆరిఫ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్




లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27

లక్కిరెడ్డిపల్లి మండలం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లక్కిరెడ్డిపల్లి క్లాస్టర్ ఇంచార్జ్ తెలుగుదేశం మండల మండల నాయకుడు యనమల మదన్మోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎం డి సేపినాయక్ , లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశంమైనార్టీ నాయకుడు ఆరిఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, యువజన& క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.
యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యలయంలో భారీ కేకునుకటింగ్ చేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, మండిపల్లి అభిమానులకు, ప్రజలకు పంచి జన్మదిన వేడుకలు తెలుగు తమ్ముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉన్నత చదువుల నిమిత్తం విదేశాల్లో ఉన్న నిశ్చల్ నాగిరెడ్డి గారు బాగా చదివి ఉన్నత పదవులను అధిరోహించాలని తెలుగుతమ్ముల ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనమల మదన్ మోహన్ తో పాటు, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు షేక్ ఆరిఫ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్లు కొండూరు వెంకటరామరాజు, భాస్కర్ రెడ్డి, జె.కె రెడ్డి, మల్లీ, డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్, అశోక్, ముక్తార్ అహ్మద్, సయ్యద్ రిజ్వాన్, సుధీర్, జనార్దన్ రెడ్డి, కావలి ఆంజనేయులు, ఓబులేసు, బోనాల ధన, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు,సిద్ధక వెంకట్రాంరెడ్డి, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి గా శ్రీ కుంకుళ్ళమ్మ

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ ఆలయంలో శరన్నవరాత్రులు ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి.
నిత్యంపూజలుఅందుకుంటూ రోజుకో అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో శనివారం భక్తులను దర్శనమిచ్చారు.
విష్ణు మహేశ్వరుల తేజస్సుతో ఆకుపచ్చని రంగు చీర ధరించి దర్శనమిస్తుంది. అర్చకులు వివరిస్తూ సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన ఆదిపరాశక్తి లలిత త్రిపుర సుందరి అమ్మవారి ని భక్తులుమహామంత్ర అధిష్టాన దేవతగా ఆరాధిస్తారు. ఈ అమ్మవారి ని పూజిస్తే ఇంట్లో శాంతి శ్రేయస్సు కలుగుతాయని అపార నమ్మకం అమ్మవారిని పూజించడం వల్ల వివాహానికి సంబంధించిన సమస్యలు తొలగుతాయని పెళ్లికాని వారికి లలితా త్రిపుర సుందరీ కటాక్షంతో వివాహ భాగ్యం తొందరగా ప్రసన్న మవుతుంది. దీంతోపాటు భయము, దుఃఖం, దారిద్ర్యము, మంగళ దోషాలు తొలుగు పోవడం కోసం భక్తులు ఉపవాసంతో నిష్టగా పూజలు చేస్తారని. ఆలయ ప్రధాన అర్చకులు పుసులూరు భైరవ స్వామి అన్నారు.
అధిక సంఖ్యలో భక్తులు, భవానీలు అమ్మవారిని దర్శించుకున్నారు.



# లక్కిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీల పురోగతి సూచిక పై శిక్షణ కార్యక్రమం

- నిధులు చెల్లించడంలో జాప్యం చేస్తున్న అధికారుల తీరును వ్యతిరేకిస్తూ,నిరసన తెలిపిన సర్పంచులు
- మద్దతు తెలిపిన ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27

మండల స్థాయి అధికారులకు , పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు ఎంపీటీసీలకు, పంచాయతీల పురోగతి సూచిక శిక్షణ పైన మండల పరిషత్ సభాభవనంలో మండల స్థాయి వర్క్ షాప్ ఒకరోజు సమావేశం ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో రెడ్డయ్య ఆధ్వర్యంలో జరిగింది. పేదరికం లేని మెరుగైన జీవనోపాధి పొందగలిగిన పంచాయతీలలో ఆరోగ్యము , నీటి సమృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, స్వయం సమృద్ధి , మౌలిక సదుపాయాలు , సామాజిక న్యాయం, సుపరిపాలన పై ఈ వర్క్ షాప్ లో చర్చించడం జరిగింది.

మండల పరిధిలోని గ్రామ పంచాయతీల లోనీ సర్పంచ్ లు వెంకటనారాయణరెడ్డి ,వెంకటరమణ తదితర సర్పంచులు లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీలకు అరకొరనిధులువిడుదలైనప్పటికీ గ్రామ పంచాయితీ బిల్లులు సర్పంచులకు చెల్లించలేదని విమర్శించారు. గత ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు సర్పంచ్లకు నిధులుతూతూమంత్రంగా ఇచ్చిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 16 నెలల అయినప్పటికీ సర్పంచులకు గౌరవ వేతనం 3000 నుంచి 10 వేలరూపాయలుఅందిస్తామని ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినప్పటికీ అమలు కాలేదు.

ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామపంచాయతీల పనితీరు మెరుగు చేస్తామని సర్పంచులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీనిలబెట్టుకోలేదనిసర్పంచులు ఆరోపించారు.





ప్రస్తుతం గ్రామపంచాయతీలకు విడుదల చేసిన నిధులను కూడా సాకులు చెబుతూ పంచాయతీ అధికారులు నిధులను చెల్లించలేదని వారు విమర్శించారు. గ్రామపంచాయతీలలోనీ ప్రభుత్వ కార్యాలయాలకు, వీధిలైట్లు విద్యుత్ చార్జీల బిల్లులు గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు బిల్లులు చెల్లిస్తే ఇస్తామని చెప్పి గ్రామ పంచాయతీ సెక్రెటరీలు సంతకాలు పెట్టించుకుని వారికి మాత్రం బిల్లులు చెల్లించేల చేశారని ఆరోపించారు. గత సంవత్సరం ఈ సంవత్సరం వేసవికాలంలో త్రాగునీరు, శానిటేషన్ పనులు, కాలిపోయిన వీధిలైట్ల పునరుద్ధరణ, కొత్త లైట్లు అమర్చడం పనులు చేపట్టినప్పటికి అదో బిల్లులు పెడతాం ఇదో బిల్లులు పెడతాం అంటూ జాప్యం చేస్తున్నారని వారు విమర్శించారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి సర్పంచులు సొంత నిధులు చెల్లించి అభివృద్ధి చేస్తున్నప్పటికి బిల్లులు చెల్లించడంలో చిన్నచూపు చూస్తున్న జిల్లా మండల అధికారులు గ్రామాల అభివృద్ధి పై ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటుచేసి గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచులు పాటుపడాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రీన్ అంబసిటర్లతో ప్రతి రోజు ఇంటింటికి చెత్త సేకరణ,ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం,మురికి నీటి గుంతలో బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం, జేసీబీతో కంపచెట్ల తొలగింపు కార్యక్రమాలు చేసినప్పటికీ సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినప్పటికి అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రెడ్డయ్య ఈవోపీఆర్డీ ఉషారాణి వివరణ ఇస్తూ వారం రోజులలో జిల్లాలోని పై అధికారులతో మాట్లాడి గ్రామపంచాయతీల బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామనీ హామీ ఇచ్చారు. అయినప్పటికీ సర్పంచ్ లు మండల అధికారులు ఇచ్చిన హామీపై అనుమానం వ్యక్తం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైనా నిధులు చెల్లించటానికి అడ్డంకులు వేస్తూ అదిగో చెల్లిస్తాం ఇదిగో చెల్లిస్తామంటూ సాకులు చెబుతున్న అధికారుల తీరుకు నిరసనగా మండలంలోని సర్పంచులు అందరూ సమావేశాన్ని బాయ్ కాట్ చేశారు. ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఎంపీటీసీలు ఎల్లమ్మ లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ అమీర్ తదితరులు సర్పంచులకు మద్దతుగా మండల సభాభవనం నుంచి సర్పంచులతోపాటు బాయ్ కాట్ చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సర్పంచులు గ్రామపంచాయతీ నిధులను వెంటనే సర్పంచులకు చెల్లించాలని వారు నినాదాలు చేశారు. లేని పక్షంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైతే కలెక్టని కూడా గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం రోజున కలుస్తామని గ్రామపంచాయతీ నిధుల పైన సర్పంచుల సాధకబాధాలను ఆయన దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు విలేకరులకు తెలిపారు.

# గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో .

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.27:

గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీ కాత్యాయినీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.
ఉత్సవాల ఏడో రోజు ఆదివారం శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థానం ఈఓ కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పట్టపు చిన్నా తెలియజేశారు.



# నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.27.

నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీ వైష్ణవి దేవి అలంకరణలో దర్శనమీచ్చిన అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు... ఏడాది నవరాత్రులు 11 రోజులు వచ్చిన సందర్భంగా.... ఈరోజు అమ్మవారు ప్రత్యేకంగా వైష్ణవి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమీచ్చారని వేద పండితుల పునీత్ శర్మ తెలియచేశారు. అమ్మవారిని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ ,పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
ఉత్సవాల ఏడవ రోజు ఆదివారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు హరిబాబు, ఈవో గంగు శిరీష తెలియజేశారు. ఉత్సవ వేడుకలను దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు డి మహాలక్ష్మి, కే ప్రభు, ఎం రాముడు, బి శ్రీదేవి, ఏ విజయ కుమారి, బి జయలక్ష్మి పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

# గుడివాడ పట్టణం గౌరీ శంకరపురంలోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.27.

గుడివాడ పట్టణం గౌరీ శంకరపురంలోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆరో రోజుకు చేరుకున్నాయి. ఉత్సవంలో భాగంగా దేవస్థాన ప్రాంగణంలో శ్రీ మహా చండీ హోమ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. హోమ పూజల్లో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు దంపతులు, గుడివాడ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ దంపతులు, పలువురు దంపతుల జంటలు పాల్గొన్నారు.
శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజలు చేశారు. హోమ పూజలను దేవస్థానం ఈవో కందులగోపాలరావు, చైర్మన్ నెరుసు బోసు, మరియు కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



# మాచర్ల లోని సర్కిల్ పోలీస్ స్టేషన్ కు విచారణ నిమిత్తం హాజరైన పిన్నెల్లి బ్రదర్స్



జనసముద్రంన్యూస్, మాచర్ల , సెప్టెంబర్ 27:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు టీడీపీ నాయకుల జంట హత్యల కేసులో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు అయన తమ్ముడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి కి విచారణకు హాజరు కావాలని పిన్నెల్లి సోదరులకు గురువారం నోటీసులు ఇవ్వడం జరిగింది.

ఈ నెల 27వ తేదీన విచారణకు హాజరు కావాలని పిన్నెల్లి సోదరులకు నోటీసులు జారీ చేయడంతో శనివారం విచారణకుమాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి, అయన సోదరుడు వెంకటరామిరెడ్డి లు పోలిస్అధికారులకుసహకరించివిచారణకుహాజరయ్యారు.

# మట్టి ఖర్చులు నిమిత్తం 10,000 రూ.లు ఆర్థిక సహాయం అందజేసిన కట్టమూరి సతీష్, జనసేన పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 27 :

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 2వ వార్డుకు చెందిన రాగిడి వెంకట్ రావమ్మ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి 26.9.2025 అనగా శుక్రవారం రాత్రి 10 గంటలకు చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకొని వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్ల వారికి ఆర్యవైశ్య నాయకులు కట్టమూరి సతీష్ సహకారంతో మాచర్ల జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు మరియు జనసేన పార్టీ నాయకులు వారికి మట్టి ఖర్చు నిమిత్తం(10, 000) పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షరీఫ్, బార్లపూడి మల్లిఖార్జునరావు మరియు ఎస్టి సంఘ నాయకులు మండ్లి గురవయ్య కలసి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.



# గజేంద్రా రెడ్డి తండ్రి శివ ప్రతాప్ రెడ్డి దశదిన ఖర్మఖాండలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27

లక్కిరెడ్డిపల్లెమండలం దిన్నెపాడు గ్రామ వైఎస్ఆర్ సిపి నాయకుడు గజేంద్రా రెడ్డి తండ్రి శివప్రతాప్ రెడ్డి దశదిన ఖర్మఖాండ కార్యక్రమం శనివారం పర్వత రెడ్డిగారిపల్లెలో జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శివప్రతాప్ రెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.
ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, సర్పంచ్ లు వెంకటనారాయణ రెడ్డి, వలి, పటాన్ ఆయుబ్ ఖాన్, ఉప సర్పంచ్ రఫీ, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సిరాజ్, వైఎస్సార్ సీపీ నాయకులు సుబ్బరాజు, గంగిరెడ్డి, దర్బార్, తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# సౌర్య నాయుడు గ్యారేజ్ ప్రారంభోత్సవం చేసిన సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 :**
శనివారం ఉదయం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులో సరస్వతి నగర్ ప్రక్కన సౌర్య నాయుడు గ్యారేజ్ ప్రారంభోత్సవానికి యజమాని ఆహ్వానం మేరకు రాష్ట్రటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి ప్రారంభోత్సవం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు





# లలితా త్రిపురసుందరి దేవి గా భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, సెప్టెంబర్ 27**
దేవి నవరాత్రులలో భాగంగా పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని కోలగుట్ల గ్రామంలోని అమ్మవారు 6వ రోజు లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. పూజారి సత్యనారాయణ శాస్త్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# కుందుర్పమ్మకు వెండి గొడుగు సమర్పించిన భక్తులు.

## - అంగరంగ వైభవంగా కుందుర్పమ్మ దేవతకు విశేష పూజలు.





**కుందుర్పి ,సెప్టెంబర్ 27,జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన కుందుర్పమ్మ దేవతకు ఆలయంలో శనివారం కుందుర్పి గ్రామవాసి ,ఈడిగ, మల్లికార్జునప్ప కుటుంబం సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి సందర్భంగా విశేష పూజలును అర్చకుని నేతృత్వంలో పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఈడిగ, హరిప్రసాద్ ,రాధమ్మ ,నేహ శ్రీ ,లు అమ్మవారికి వెండి గొడుగు సమర్పించి భక్తి భవాన్ని చాటుకున్నారు.
కాగా కుందుర్పమ్మ దేవతకు ఆలయ అర్చకులు జలాభిషేకం, పాలాభిషేకం, అభిషేకం ఆకు పూజ కుంకుమార్చన, పూలు, తమలపాకులతో అమ్మవారిని శోభాయ మానంగా అలంకరణ చేశారు ఈ పూజ చూడడానికి గ్రామస్తులు తండోప తండాలుగా ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.
అనంతరం హాజరైన భక్తాదులకు మల్లికార్జున కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్న దానం, తీర్థప్రసాదంను అందించారు.
ఈ కార్యక్రమంలో మల్లికార్జున కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 6వ రోజు లలితా త్రిపురసుందరి దేవి గా భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 27 :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలోని శ్రీ హరి హర బాల నాగేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అమ్మవారు దేవీ నవరాత్రులలో భాగంగా 6వ రోజు లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. పూజారి సాయి శాస్త్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# సీనియర్ నటుడుఎస్ కే జాన్ సైదా గారికి తెలుగు కళా రత్నాలు సంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో డాక్టర్ యు వి రత్నం డాక్టర్ డి. ఉషారాణి వారి చేతుల మీదుగా శాలువా మెమొంటో పూలమాలలతో ఘనంగా సన్మానించినారు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**
హుజూర్నగర్ పట్టణానికి చెందిన 18 వ వార్డు చెందిన షేక్ జాన్ సైదా గాంధీనగర్ విజయవాడ నందు జరిగిన జాతీయ కవి సమ్మేళనంలో తెలుగు కళా రత్నాలు సంస్కృతిక సేవా సంస్థ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా ఎస్.కె జాన్ సైదా గారిని నియమించడం జరిగింది నన్ను సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసిన తెలుగు సంస్కృతిక సంస్థ వారికి నా హృదయపూర్వక
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ముఖ్య అతిథి డిఎస్పి మురళి కృష్ణ మురళి సంస్థ సీఈవో డాక్టర్ యూవీ రత్నం డాక్టర్ డి ఉషారాణి సంస్థ జాతీయ అధ్యక్షురాలు తదితరులు కళాకారులు కళాభివందనాలు పాల్గొన్నారు




# దుబాయ్ లో బతుకమ్మ వేడుకలకు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి



**జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 27 జనసముద్రం న్యూస్ ప్రతినిధి**
బతుకమ్మ సంబరాల్లో భాగంగా దుబాయిలో జిటీఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలకు యూనిటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన తెలంగాణ కాంగ్రెస్ దుబాయ్ ఇంచార్జ్ అట్లీష గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ పల్లె బాలరాజు గౌడ్ పాల్గొన్నారు

# శ్రీవారి దేవస్థానం నుంచి విజయవాడ కనకదుర్గమ్మ కి పట్టు వస్త్రాలు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**
విజయవాడలో జరుగుతున్న ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆరవ రోజు కనకదుర్గమ్మ అమ్మవారు.శ్రీలలితత్రిపురసుందరిగాదర్శనమిచ్చారు . దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు పురస్కరించుకున్న సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం తరపున దేవస్థానం అనువంశిక ధర్మకర్త నివృతరావు దంపతులు,ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి దంపతులు శనివారం కనకదుర్గమ్మ కి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా శ్రీవారి దేవస్థానం ఈవో దంపతులు,ఆలయ ధర్మకర్త దంపతులు,అర్చకులు,పండితులవేద మంత్రోచ్ఛరణ నడుమ పూలు, పండ్లు, పట్టు వస్త్రాలను తీసుకువెళ్లి శ్రీ కనకదుర్గమ్మ కి సమర్పించారు. అనంతరం ద్వారకాతిరుమల దేవస్థానం ధర్మకర్త మరియు ఈవో వారికి దుర్గమ్మ దేవస్థానం ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా అమ్మవారిని దర్శించుకుని అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి అమ్మవారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు.
ఆలయ ఈవో వీ కే సేన నాయక్ అమ్మవారి జ్ఞాపకను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ నటరాజ రావు, రమణ రాజు, సూపర్డెంట్ కే వి డి ప్రసాదు,వేద పండితులు,అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.



# అధిక ధరలకు దుకాణ దారులు అమ్మితే చర్యలు తప్పవు.

**-సూపర్ జిఎస్టి ...సూపర్ సేవింగ్స్ పట్ల నిర్వాహకులు ప్రజలకు అవగాహన**
**-అనంత పురం డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ,**
**-శివ మోహన్ రెడ్డి .**

**కుందుర్పి, సెప్టెంబర్ 27 జనసముద్రం న్యూస్:**
ఈనెల 22న అర్ధరాత్రి నుంచి జీఎస్టీ ధరలు తగ్గాయని, తద్వారా దుకాణదారులు ఎవరైనా సరే అధిక ధరలకు వినియోగ ధరలకు అమ్మితే చర్యలు తప్పవని దుకాణం నిర్వాకులకు, అనంతపురం డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్, శివ మోహన్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు.
శనివారం మండల కేంద్రమైన కుందుర్పిలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ అంశంపైన స్థానిక లక్ష్మి జనర్ధన బేకరి ప్రధాన రస్తా వద్ద ర్యాలీని నిర్వహించినారు. ఈ క్రమంలోనే పలు దుకాణాలను ఆయన సందర్శించి నిశితంగా పరిశీలించారు.కాగా దుకాణాల ముందు పాత ధరలు మరియు జిఎస్టి తగ్గించిన తర్వాత అమలులో ఉన్న ధరలను దుకాణం ముందు బోర్డు ను ఉంచాలనికమిషనర్దుకాణదారులకు సూచించారు. స్థానికులు ఏ ఒక్క దుకాణంలో కూడా తగ్గించిన




జిఎస్టి ధరలకు సరుకులు ఇవ్వడం లేదని అన్నారు, మండల కేంద్రంలో ఉన్న ప్రదీప్ సూపర్ మార్కెట్ లో కూడా ఇంకా రెండు నెలలు పడుతుంది. జిఎస్టి రేట్లు అమల్లోకి రావడానికి కావున మేము పాత ధరల ప్రకారం సరుకులు విక్రయిస్తామని తెలిపారు. పాత సరుకు ఉన్నంతవరకు పాత ధరలకే విక్రయిస్తామని అన్నారని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.
ఈ సందర్భంగా ఆయన కమిషనర్ మాట్లాడుతూ. అయితే దుకాణ దారులు అధిక ధరలకు అమ్మితే పొరపాటున, ఫిర్యాదు దారులు తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. అలా ఫిర్యాదు చేస్తే ఫిర్యాదులు ఫిర్యాదు మేరకు నిర్వాహకుల పైన కేసులు నమోదు



చేస్తామని పేర్కొన్నారు. కాగా తగ్గిన ధరల మేరకు వినియోగదారులుకు వస్తువులను చేరవేయాలని సూచించారు. దాని ప్రకారమే ఫుడ్ ఐటమ్స్, టూత్ పేస్ట్, పుస్తకాలు, ప్యాకెట్ ఐటమ్స్, పిల్లలకు తగ్గింపు ధరలకే అమ్మాలన్నారు. పాతదరల పట్టిక ప్రకారం, కొత్తధరల పట్టిక బోర్డును షాపులో పొందపరచాలని కోరారు. అయితే ఆడిటర్తో మరిన్ని వివరాలను అడిగితే వివరాలను వెల్లడిస్తారు అన్నారు. జీఎస్టీ తగ్గింపు పట్ల అటు ప్రజలలోనూ, ఇటు దుకాణం వివాహకులు ఇరువురుకు అవగాహన కల్పించి జన జాగృతి కల్పించారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,ప్రజాప్రతినిధులు, జనసేనబిజెపివైసిపిపార్టీలనాయకులు, పాల్గొన్నారు.

# పెన్షనర్ల జన్మదిన వేడుకల్లో పాల్గొని ప్రసంగిస్తున్న పెంటయ్య

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27**
**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం**
పశు సంతతిని రక్షించకపోతే మానవుడికి మనుగడలేదని కోదాడ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య అన్నారు. శనివారం హుజూర్నగర్ ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మనుషుల ఆరోగ్యం బాగుపడాలంటే ముందుగా పశువులు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పశువులు తమ మనుగడను కోల్పోతున్నాయని వాటి వల్ల మరణిస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించడానికి పలు సంస్థలతో పశుసంవర్ధక శాఖ చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పశుసంతతి పై ఆధారపడి ఉన్నదని అన్నారు.
గతంలో మాదిరిగా కాకుండా పశువులకు పలు వ్యాధులు సంక్రమించకుండా ముందస్తుగా టీకాలు వేసే పద్ధతి అమల్లోకి వచ్చింది అన్నారు. కోదాడ ప్రాంతంలో దాతల సహకారంతో ప్రయోగాత్మకంగా తాము రూపకల్పన చేసిన ప్రయోగం వల్ల అదనపు పాల ఉత్పత్తి వచ్చిందన్నారు. స్థానిక ఎముకల ఆసుపత్రులలో వారు వాడగా మిగిలిపోయిన పరికరాలను ఉపయోగించి పశువులకు చికిత్సలు చేస్తున్నట్లు పెంటయ్య తెలిపారు. ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తే ఏ పనిలోనైనా సంతృప్తి లభిస్తుందని అన్నారు.
జన్మదిన వేడుకలు జరుపుకున్న పెన్షనర్లను ఆయన అభినందించారు. సమావేశానికి సంఘం అధ్యక్షులు చెన్నసోమయ్యఅధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు అంకతి అప్పయ్య, మొయినుద్దీన్, నారప్ప రాజు వెంకటేశ్వరరావు, ఎం ఎస్ ఎన్ రాజు ,కెవిఎన్ మూర్తి, తాటి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మయ్య, ముక్క మధుసూదన్,ఎల్ సత్యనారాయణ,




జక్కుల వెంకటేశ్వర్లు, రాధా దుర్గ, తెరిసా, చెన్నా సైదులు,మరోపశువులడాక్టర్శ్రీనివాసరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# సీఐ చరమందరాజ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరగాని నాగన్న గౌడ్ కలసి ప్రారంభించినారు




**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**
27/09/2025 న హుజూర్నగర్ లో నూతనంగా ప్రారంభించబడిన మిస్టర్ చీఫ్ అండ్ బెస్ట్ (సెలూన్) బార్బర్ షాప్. రాజీవ్ సర్కిల్ సెంటర్లో హుజూర్నగర్ సిఐ చరమంద రాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరగని నాగన్న గౌడ్ గారితో కలిసి ప్రారంభించారు యువతకి చేయూతనిస్తూ యువత నిరుద్యోగ వృత్తికి అభివృద్ధికి ముందుండాలని పేర్కొన్నారు రానున్న రోజుల్లో యువత దేశానికి అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు
యువత మునుముందు అభివృద్ధి పథంలో నడవాలని యువతకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామనియువతఅభివృద్ధికిపాలుపంచుకుంటామని అన్నారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు పిల్లుట్ల సుధీర్ చంద్రగిరి ఆంజనేయులును అభినందిస్తూ ఇలాగే యువత ముందుకు వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో INTUC హుజూర్నగర్ బ్లాకు అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి INTUC హుజూర్నగర్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి చింతకాయల రామమునగోటి హనుమంతురావు ఫకీర్ లింగారెడ్డి పిల్లుట్ల వెంకటరమణ చంద్రగిరి ముత్తయ్య నగరికంటి హరితేజ పొట్టి శ్రీరాజ్ గోసుల వీరబాబు కుమ్మరిశెట్టి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోడెం వీరయ్య సన్మానించిన ప్రమోద్ కుమార్

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ కలవడానికి మర్యాదపూర్వకంగా విచ్చేసిన కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు, ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోడెం వీరయ్య సన్మానించిన ప్రమోద్ కుమార్ వారు మాట్లాడుతూ పోడెం వీరయ్య కొత్తగూడెం భద్రాచలం జిల్లాలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికి జిల్లా అధ్యక్ష పదవులు మండల అధ్యక్ష బ్లాక్ కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇవ్వాలని కోరారు ప్రమోద్ కుమార్ పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు వస్తాయని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహా, పడిగల ప్రదీప్,, సేవాలాల్ రాష్ట్ర



కార్యదర్శి పిట్టల బాలరాజ్, దోసరి మధు, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,సెప్టెంబర్ 28.2025

# నిబద్ధత కలిగిన రాజకీయ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ.

-మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర.
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.






మహేశ్వరం, సెప్టెంబర్ 27, జనసముద్రం న్యూస్ : నిబద్ధత కలిగిన రాజకీయ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ నాయకులలో కొండా లక్ష్మణ్ బాపూజీకిఒకప్రత్యేకగుర్తింపుఉంటుందనిపేర్కొన్నారు. నిజాంనిరంకుశానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర లక్ష్మణ్ బాపూజికి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. నిజాం పాలనపై నిప్పుల యుద్ధం చేసిన ధీరుడు అని ఆమె పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. చేనేత సహకార ఉద్యమంతో పాటు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక భూమిక పోషించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్, సహకార బ్యాంకు మాజీ చైర్మన్ మంచె పాండు యాదవ్, మాజీ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత, నాయకులు మునగపాటి నవీన్, వర్కల యాదగిరి గౌడ్, పోచారం సుధాకర్ రెడ్డి, అంబయ్య యాదవ్, ఆనందం, శివగంగ దేవాలయం మాజీ చైర్మన్లు నిమ్మగూడెం సుధీర్ గౌడ్, కాకి కుమార్, మంత్రి రాజేష్, లచ్చా నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, దుద్దు కృష్ణ యాదవ్, జోరల రమేష్, చంద్రమౌళి, మహేందర్, ఒగ్గు లింగం, వీరిబాబు పద్మశాలిసంఘంనాయకులుపెద్దసంఖ్యలోపాల్గొన్నారు.

# దేవీ నవరాత్రు లు కులమతాలకు అతీతం

## - జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు



జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:సెప్టెంబర్ 27: దేవీ నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతమనీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు అన్నారు.పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో అవోప ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తంబోలా ఆటకు ముఖ్యఅతిథిగా వ్యవహరించిన ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా లక్షెట్టిపేటలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఇట్టి ఉత్సవాలలో కుల,మతాలకతీతంగా అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు అంతేకాకుండా దేవీ నవరాత్రులు ప్రకృతి ని పూజించే విధానంగా చూడాలన్నారు.నవరాత్రులలో బతుకమ్మ ఆట ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పూలను దైవం గా కొలవడం ప్రత్యేకమన్నారు. ఈ సందర్భంగా యూనిట్ అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఏడు దేవీ మండపాలు ఏర్పాటు చేయడం శుభసూచకమని అన్నారు ఈ కార్యక్రమంలో ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్ జిల్లా ఆ ఉప కార్యదర్శి శ్రీనివాస్ ఆర్థిక కార్యదర్శి అక్కెనపల్లి రవీందర్ గౌరవ అధ్యక్షుడు పాలకుర్తి సుదర్శన్ సభ్యులు నరేందుల భీమన్న కొత్త అనిల్ నరేందుల రమేష్ మాదంశెట్టి సతీష్ మాజీ కౌన్సిలర్ చింత సువర్ణ నల్మాస్ ధనలక్ష్మి సాయిని కవిత పల్లెర్ల శైలజ సౌజన్య మరియు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విశాల సహకార సంఘం 71వ మహాసభ

- మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజికి సన్మానం
- సహకార సంఘం చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్





జనసముద్రం న్యూస్ 27 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ది విశాల సహకార సంఘంలో 71 వ మహా జనసభ అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా సుకినే సంతాజి ని సంగం అధ్యక్షులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారువిశాలసహకారసంఘంఅధ్యక్షులుమాట్లాడు తూ. సంఘం ఆడిట్ ప్రకారం ఏ గ్రేడ్ సంఘంగా అభివృద్ధి చెందినది ఒక్క సంవత్సరం మనకు 77 లక్షల రూపాయల లాభం వచ్చిందని సంఘం లాభం రెండు కోట్ల 17 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినాము సభ్యుల వాటా ధనం మీద ఫోర్ పర్సెంట్ బోనస్ కూడా ఇచ్చినాము సంఘం ఏర్పాటు అయిననుండి సభ్యులకు ఎప్పుడు కూడా బోనస్ ఇవ్వలేదు సంఘం లాభాల్లోకి వచ్చినందువల్ల సభ్యులకు బోనస్ ఇవ్వడం జరిగింది. సొసైటీ ఆవరణంలో పెట్రోల్ పంపు మరియు ఫంక్షన్‌హాల్‌కూడాఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విశాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు మునిగడప శేషగిరి, డైరెక్టర్లు లోకిని సూరయ్య, బచ్చు వెంకట్రావు, కాగితాల శ్రీనివాస్, పోతార బోయిన ఐలయ్య, ముప్పు మహేందర్, ఎడవెల్లి సంధ్య, మేకల సమ్మక్క, మన్నుర్తి సమ్మయ్య, బరీదుల రాజిరెడ్డి, నాగిళ్ల కృష్ణమూర్తి శర్మ, మండ పోచయ్య, కోశాధికారి తిరుపతి, ఝాన్సీ రాణి, శివకుమార్, సురేష్,బిక్షపతి, దుర్గయ్య, రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఎర్రంపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం

## జనరల్ బాడీ మీటింగ్ తాలూరి చినబాబు ఆధ్వర్యంలో



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 27 సెంట్రల్ బ్యాంక్ నుండి క్రాఫ్ లోన్స్ ఎల్ టి లోన్స్ ఏడు కోట్ల యాభై లక్షలు ఎల్ వో సి చైర్మన్ గన్ ఆంజనేయులు మన సొసైటీకి ఇచ్చారు కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేయడం అలాగనే ఎర్రంపల్లి సొసైటీ 25-5-19 25 ఏర్పడి ఇప్పటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న రైతులు సూచన మేరకు ఎర్రంపల్లిలో నూతన సొసైటీ బ్యాంకు బిల్డింగ్ నిర్మాణా0 చేయాలని ఎక్స్ ఎం సి చైర్మన్ ముత్తా రెడ్డి ఎక్స్ సొసైటీ ప్రెసిడెంట్ జంగా చెన్నకేశవరెడ్డి ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ చిలుకూరు సుధీర్ రెడ్డి కనుమత రెడ్డి రాజా రెడ్డి చైర్ పర్సన్ కోరడం జరిగింది




# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన

## జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్





జగిత్యాల సెప్టెంబర్ 27 జనసముద్రం జిల్లా ప్రతినిధి జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో 20 లక్షలు నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో డిఈ మిలింద్, ఎమ్మార్వో వరంధన్, మాజీ సర్పంచ్ లు నందయ్య, చిర్ర నరేష్, శంకరయ్య, మాజీ AMC ఛైర్మెన్ దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,గడ్డం నారాయణ రెడ్డి,మల్లారెడ్డి, జైరాం సురేష్,సత్తన్న,రామ్ శంకర్,అంకం సతీష్, రాజేశ్వర్ రెడ్డి,అంజన్న,నారాయణ,ఏ ఈ రాజమల్లయ్య, అరే తిరుపతి,కృష్ణ కుమార్, అధికారులు,నాయకులు, ప్రజలు,పాల్గొన్నారు.

# మంత్రి బండి సంజయ్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ



జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 27 కేంద్ర హోంశాఖ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ ని మర్యాద పూర్వకంగా కలసిన భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ మరియు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు కొనరావుపేట మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి కలసి మాట్లాడటం జరిగింది.అలగే కొనరావుపేట మండల కేంద్రంలో.

రోడ్డు బాగాలేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.దానికి తాను సానుకూలంగా స్పందించినారు

ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ బీజేపీ ఉప అధ్యక్షులు చింతల పరుశురాం,నాయకులు జింక వెంకటి, మోతుకు మోహన్, బోయిని నరసయ్య దుర్ల శంకర్, శంకర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లాలో అరెస్టు చేసిన ఆదివాసిని జన్నారం

## తాసిల్దార్ ముందు బైండోవర్ చేసిన అటవీ శాఖ అధికారులు



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 కుడిమెత బారికరావు అనే వ్యక్తి పాములవాడ అడవిలో వంట చెరుకు కోసం వెళ్లిన వ్యక్తిని జోడేన్ ఘాట్ ఎఫ్ ఆర్ ఓ జ్ఞానేశ్వర్, అతని పై పాలగోరి వాసి అనుకొని శుక్రవారం సాయంత్రం ఇంధన్ పల్లి రేంజ్ అధికారి శ్రీధర్ చారి కి అప్పజెప్పారు. జన్నారం ఫారెస్ట్ డివిజన్ ఆఫీసులో ఆదివాసి వ్యక్తిని శనివారం సాయంత్రం వరకు ఉంచి జన్నారం మండల ఎంఆర్వో రాజా మనోహర్ రెడ్డి ముందు అటవీ శాఖ అధికారులు బైండోవర్ చేశారు.

ఇతనిని ఎందుకు అరెస్టు చేశారో అతనికే తెలియని పరిస్థితి ఉంది.

కట్టెలకు వెళ్లిన ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు శిక్షించడం సరైన పద్ధతి కాదు అని పలువురు మేధావులు తెలుపుతున్నారు. పాలగోరి వాసులు మంచిర్యాల జిల్లాకు చెందినవారు కాదు, అంటూనే వారిని తీసుకువచ్చి జన్నారం మండల ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయడం సరైన పద్ధతి కాదు అంటూ ఇక్కడున్న స్థానిక ప్రజలు అంటున్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో

## ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రాలు

## జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్






జగిత్యాల సెప్టెంబర్ 27 జనసముద్రం జిల్లా ప్రతినిధి బీర్పూర్ మండలం తాళ్ళ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (హెల్త్ సబ్ సెంటర్)కార్యక్రమంలో భాగంగా 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పల్లె దావకానాను ప్రారంభించి,బీర్ పూర్ మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 3 లక్షల 58వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్,డి ఈ మిలింద్,ఎంపీడీవోభీమేష్,మహంకాళి రాజన్న,మహిపాల్ రెడ్డి,నారపాకరమేష్,అశోక్,మధు,మండలనాయకులు, ప్రజలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోరంగా మారిన పెదవేడు గ్రామం లోనీ రోడ్లు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 పెదవేడు పెదవేడు విలేజ్ కి ఎన్నడు మంచి రోజులు వస్తాయో ఏమో. ఇంతకు ముందు ఉమ్మడి గ్రామపంచాయతీ లో ఉన్నపుడు అయిన కొంచెం బాగ ఉండేది విలేజ్ లోని రోడ్లు అయినా మోరీలు అయినా బాగుండేవి.

ఇపుడు గ్రామ పంచాయతీ ఏర్పాటు అయిన తర్వాత చాలా ఘోరంగా మారింది రోడ్లు లేవు మోరీలు లేవు స్ట్రీట్ లైట్లు లేవు ఈ దుస్థితి ఇక మారదా ఈ విలేజ్ కి ఎన్నడు మంచి రోజులు వస్తాయో చూడాలి. ఈ రోడ్ డైలీ నిత్యం జనాలు బండ్లు స్కూల్ బాస్ లు తిరిగే మార్గం కనీసం గ్రామ అధికారి చూసి చూడనట్టు అంటునారు ఈ రోడ్ ఇలా మరి ఎన్నోనెలలు గడుస్తుంది ఈ మోరీ కాలువలో పడే దుస్థితి ఉంది కారు బస్ లు వెళ్ళే పరిస్థితే లేదు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram